# నిజం చెప్పుతాం

Nijam Cheputham

తెలుగు దినపత్రిక

సూర్యాపేట సోమవారం 09-05-2025 ఎడిటర్: కామళ్ల కాంతయ్య సంపుటి: 4 సంచిక:90 పేజీలు: 4 వెల: రూ.1/-


## సరికొత్త టెక్నాలజీని ఆవిష్కరించిన రష్యా

అంతరిక్ష రంగంలో రష్యా మరో కీలక ముందడుగు వేసింది. కక్ష్యలో తిరిగే అంతరిక్ష కేంద్రాల (ఆర్బిటల్ స్టేషన్ల) నుంచి వ్యోమనౌకలను ఆటోమేటిక్‌గా ప్రయోగించడంతో పాటు, ఆ స్టేషన్ల నిర్వహణను రోబోలతో చేపట్టేందుకు వీలు కల్పించే ఓ సరికొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసింది. ఈ వినూత్న ఆవిష్కరణకు రష్యా పేటెంట్ కూడా పొందింది.

## ఎన్టీఆర్ స్ఫూర్తి అజరామరం...

ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో 'ఎన్నారై తెలుగుదేశం, స్థానిక తెలుగు సాంస్కృతిక సంస్థ'ల ఆధ్వర్యంలో శనివారం నాడు నందమూరి తారక రామారావు సినీ వజ్రోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. వేలాది మంది ప్రవాస భారతీయులు, ఎన్టీఆర్ అభిమానుల సమక్షంలో ఈ కార్యక్రమం కన్నుల పండువగా సాగింది.

## గోపీనాథ్ మరణం బీఆర్ఎస్‌కు
# తీరని లోటు

- సౌమ్యుడైన ప్రజానేతగా పేరు తెచ్చుకున్నారని ప్రశంస
- మాగంటి కుటుంబం, అభిమానులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన కేసీఆర్
- మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్



హైదరాబాద్,జూన్8,(నిజం చెపుతాం) జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, టి. హరీశ్ రావు సంతాపం వ్యక్తం చేశారు. ఆయన మరణం బీఆర్ఎస్‌కు తీరని లోటని కేసీఆర్ అన్నారు. గోపీనాథ్ ఎంతో కష్టపడి రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగారన్నారు. సౌమ్యుడైన ప్రజానేతగా పేరు తెచ్చుకున్నారన్నారు. మాగంటి కుటుంబ సభ్యులకు, అభిమానులకు కేసీఆర్ ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన అకాల మరణం తీవ్రంగా కలచివేసిందని కేటీఆర్ అన్నారు. గోపీనాథ్‌ను కోల్పోవడం బీఆర్ఎస్‌కు తీరని లోటని పేర్కొన్నారు. మూడుసార్లు ఎమ్మెల్యేగా జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో అభివృద్ధికి కృషి చేశారని కొనియాడారు.

## తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ...

- బీసీ, ఎస్సీ వర్గాలకు దక్కనున్న మంత్రి పదవులు
- మంత్రి పదవులు వి.శ్రీహరి ముదిరాజ్, వివేక్, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్‌ల
- శాసనసభ ఉప సభాపతిగా రామచంద్రునాయక్ ఎంపిక



హైదరాబాద్,జూన్8,(నిజం చెపుతాం) తెలంగాణ క్యాబినెట్ లో మరో ముగ్గురు నేతలకు చోటు దక్కింది. కొత్తగా ఎమ్మెల్యేలు గడ్డం వివేక్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లు ఈ రోజు ఉదయం ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్ భవన్ లో నూతన మంత్రులతో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం చేసిన వారిలో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ఉన్నారు. తాజా విస్తరణలో కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయాన్ని పరిగణనలోకి తీసుకున్నది. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు మాత్రమే అవకాశం కల్పించింది. కాగా, ఈసారి మంత్రివర్గ విస్తరణలో సుదర్శన్ రెడ్డి, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిలకు చోటు దక్కుతుందని ప్రచారం జరిగిన విషయం తెలిసిందే. అయితే, ప్రస్తుతానికి ఎస్సీ, బీసీలకు మాత్రమే అవకాశం ఇవ్వాలని అధిష్టానం సూచించినట్లు తెలిసింది. కొత్త మంత్రులతో పాటు శాసనసభ డిప్యూటీ స్పీకర్ గా రామచంద్రునాయకన్ ను కాంగ్రెస్ అధిష్టానం ఎంపిక చేసింది



# ప్రజలకథే నా ఆత్మకథ...

## హైదరాబాదులో బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ

- మోదీ, చంద్రబాబు వద్ద చదువుకుని... రాహుల్ వద్ద ఉద్యోగం చేస్తున్నా: సీఎం రేవంత్ రెడ్డి
- హాజరైన తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి
- ఇటీవల నీతి ఆయోగ్ సమావేశం సందర్భంగా జరిగిన సంభాషణ వెల్లడించిన వైనం

హైదరాబాద్,జూన్8,(నిజం చెపుతాం) హైదరాబాదులో హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆత్మకథ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఓ ఆసక్తికర అంశాన్ని అందరితో పంచుకున్నారు. ఇటీవల తాను ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన నీతి ఆయోగ్ సమావేశానికి హాజరయ్యానని, ఈ సందర్భంగా ఆయనతో కలిసి మధ్యాహ్న భోజనం చేశానని రేవంత్ రెడ్డి వెల్లడించారు. ఈ సందర్భంగా మోదీ... చంద్రబాబు గారిని చూపించి మీ సన్నిహితుడు కూడా ఇక్కడే ఉన్నారు అని చెప్పారు. అప్పుడు నేను... స్కూల్ మీ (బీజేపీ) వద్ద చదువుకున్నాను... కాలేజి ఆయన (చంద్రబాబు) వద్ద చదువుకున్నాను... ఇప్పుడు రాహుల్ గాంధీ వద్ద ఉద్యోగం చేస్తున్నాను అని చెప్పాను. దాంతో అందరూ నవ్వేశారు" అని రేవంత్ రెడ్డి వివరించారు.

## టీఎఫ్‌సీసీ అధ్యక్ష పదవికి సునీల్
# నారంగ్ రాజీనామా


- ఎన్నికైన 24 గంటల్లోనే పదవి నుంచి తప్పుకోవడంపై చర్చ
- కొందరు తనను సంప్రదించకుండా ప్రకటనలు ఇస్తున్నారని ఆరోపణ
- అలాంటి ప్రకటనలకు తాను బాధ్యుడిని కానని స్పష్టం
- శనివారం మూడోసారి అధ్యక్షుడిగా ఎన్నికైన సునీల్ నారంగ్



హైదరాబాద్, జూన్ 8, (నిజం చెపుతాం)తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి (తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ - టీఎఫ్‌సీసీ) అధ్యక్ష పదవికి ప్రముఖ నిర్మాత, డిస్ట్రిబ్యూటర్ సునీల్ నారంగ్ అనూహ్యంగా రాజీనామా చేశారు. అధ్యక్షుడిగా ఎన్నికై, బాధ్యతలు స్వీకరించిన 24 గంటలు కూడా గడవకముందే ఆయన ఈ నిర్ణయం తీసుకోవడం తెలుగు సినీ పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో టీఎఫ్‌సీసీ నూతన కార్యవర్గాన్ని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ ఎన్నికల్లో సునీల్ నారంగ్ వరుసగా మూడోసారి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కార్యదర్శిగా శ్రీధర్‌తో పాటు మరో 15 మంది కార్యవర్గ సభ్యులను కూడా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సునీల్ నారంగ్ మాట్లాడుతూ, థియేటర్ల విషయంలో తరచూ వినిపించే "ఆ నలుగురు" అనే ప్రస్తావనలో వాస్తవం లేదని, థియేటర్లు వాటి యజమానుల వద్దే ఉన్నాయని స్పష్టం చేశారు. అంతేకాకుండా, "హీరోలు దేవుళ్ళతో సమానం. వారికి వ్యతిరేకంగా మాట్లాడే సాహసం ఏ ఎగ్జిబిటర్, డిస్ట్రిబ్యూటర్, నిర్మాత చేయరు" అని వ్యాఖ్యానించారు. అగ్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ గురించి మాట్లాడుతూ, "ఆయన ఒక తుపాను లాంటి వారు, ఆయన సినిమాను ఆపగలిగే శక్తి ఎవరికీ లేదు" అని అన్నారు.అయితే, ఇంతలోనే అనూహ్యంగా ఆదివారం ఉదయం సునీల్ నారంగ్ తన రాజీనామాను ప్రకటించారు.

## హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మికి
# ఫోన్ వేధింపులు

- జీహెచ్ఎంసీ మేయర్, ఆమె తండ్రి కేకే అంతు చూస్తానంటూ దుండగుడు బెదిరింపులు
- మేయర్ పీఆర్వో ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న బంజారాహిల్స్ పోలీసులు



8

## మహిళలను, బౌద్ధ వారసత్వాన్ని అవమానించడం
# దారుణం

- సాక్షి టీవీ చానల్లో అమరావతి మహిళలపై వ్యాఖ్యలు
- ఖండించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్
- జర్నలిస్టు ముసుగులో వ్యాఖ్యలు చేశారంటూ ఆగ్రహం
- ఆ వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర దాగి ఉందని ఆరోపణ



8

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ఒక టెలివిజన్ ఛానెల్‌లో విశ్లేషకుడి ముసుగులో ఒక వ్యక్తి చేసిన తీవ్ర వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు.

## అఖిల్-జైనాబ్ పెళ్లి రిసెప్షన్ కు
# హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

- అన్నపూర్ణ స్టూడియోస్‌లో అఖిల్, జైనాబ్ వివాహ విందు
- సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న రిసెప్షన్ ఫోటోలు
- జూన్ 6న అఖిల్, జైనాబ్ వివాహం
- వేడుకకు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి, వెంకయ్యనాయుడు
- వధూవరులను ఆశీర్వదించిన మహేశ్ బాబు, సూర్య
- పలువురు సినీ, రాజకీయ, క్రీడా ప్రముఖుల రాక



8

## కేసీఆర్ ను కాపాడాల్సిన
# అవసరం నాకు లేదు



- కేబినెట్ లో చర్చించకుండా ప్రభుత్వంలో ఏమీ జరగదని వెల్లడి
- తుమ్మల నాగేశ్వర్ రావు వ్యాఖ్యలను తిప్పికొట్టిన ఈటల

బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ను కాపాడాల్సిన అవసరం తనకు లేదని బీజేపీ నేత, తెలంగాణ మాజీ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన ఈటల.. కేసీఆర్ ను రక్షించేందుకే వాస్తవాలను దాచిపెట్టారన్న ఆరోపణలపై మాజీ మంత్రి స్పందించారు. ఆదివారం ఈటల రాజేందర్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినపుడు ఆర్థిక మంత్రిగా ఉన్నానని, ఆ సమయంలో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు, వాటిలో తన పాత్రను కమిషన్ ముందు వెల్లడించినట్లు చెప్పారు.ఈ విషయంలో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకే కాంగ్రెస్ నేతలు ఇలాంటి కామెంట్స్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ఐపీవో బాటలో లలితా జువెలరీ..

- పబ్లిక్ ఇష్యూకు లలితా జువెలరీ మార్ట్ సన్నాహాలు
- ప్రమోటర్ కిరణ్ కుమార్ జైన్ షేర్ల విక్రయం
- కొత్తగా 12 స్టోర్ల ఏర్పాటుకు నిధుల వినియోగం

ప్రముఖ ఆభరణాల విక్రయ సంస్థ లలితా జువెలరీ మార్ట్ త్వరలోనే పబ్లిక్ ఇష్యూకు (ఐపీవో) వచ్చేందుకు సిద్ధమవుతోంది. దీని ద్వారా సుమారు రూ.1700 కోట్లు సమీకరించాలని సంస్థ లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకు సంబంధించిన ప్రాథమిక పత్రాలను మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి సమర్పించింది.సమీకరించదలచిన మొత్తంలో రూ.1200 కోట్ల విలువైన తాజా ఈక్విటీ షేర్లను జారీ చేయాలని లలితా జువెలరీ ప్రతిపాదించింది. దీనికి అదనంగా ఆఫర్ ఫర్ సేల్ (ఓఎఫ్ఎస్) విధానంలో సంస్థ ప్రమోటర్ అయిన కిరణ్ కుమార్ జైన్ తన వాటా నుంచి రూ.500 కోట్ల విలువైన షేర్లను విక్రయించనున్నారు.

# కన్నుల పండుగగా ఇందిరమ్మ ఇండ్ల పూజా కార్యక్రమం

**- కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం నాయకులు కుక్కల నరసింహ్మా**

సంస్థాన్ నారాయణపురం,చిల్లాపురం,జూన్ 8,(నిజం చెపుతాం):మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సహకారంతో సంస్థాన్ నారాయణపురం మండలం పరిధిలోని చిల్లాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కొప్పు నవ్య,మెరుగు సుజాత,లింగంపల్లి నవనిత,మేకల అనిత,పెట్టిగల శోభ,షేక్ ఫాతిమా,లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయ్యా.ఈ కార్యక్రమంలో మునుగోడు నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కుక్కల నరసింహ్మా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వము పేదల ప్రభుత్వము ప్రతి ఒక్కరికి ఇల్లు లేని నిరుపేదలకు మంజూరు అవుతాయని అన్నారు.గత ప్రభుత్వం పది సంవత్సరాలు గడిచిన నియోజవర్గంలో కాదు రాష్ట్రంలో ఎక్కడ ఇవ్వలేదని మా ప్రభుత్వం వచ్చిన తర్వాత గూడు లేని ప్రతి ప్రతి పేదవానికి ఇల్లులే ని ఇల్లు కట్టిస్తారని అన్నారు.ప్రతిపక్షాలు ఇందిరమ్మ ఇండ్ల పథకంపై చేసే అసత్య ఆరోపణలు ప్రజలు నమ్మవద్దని,తెలంగాణ రాష్ట్రంలో ప్రతి ఒక్క పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు వస్తాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మండల నాయకులు పరుసబోయిన నరసింహ,లింగంపల్లి రేణుక,మెరుగు పెద్ద





జంగయ్య,కాంగ్రెస్ నాయకులు బండి యాదయ్య,లింగంపల్లి జలంధర్,మేకల యాదగిరి,లింగంపల్లి వెంకన్న,ఎస్సీ సెల్ నాయకులు దుబ్బాక నవీన్,ఎస్.కె రహీం గౌస్,తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ప్రజలను నిరాశపరిచిన కాంగ్రెస్ అధిష్టానం

**- భువనగిరి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ**



సంస్థాన్ నారాయణపురం,జూన్ 8,(నిజం చెపుతాం):తెలంగాణ ప్రభుత్వం మంత్రివర్గ విస్తరణలో మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి మంత్రి పదవి ఇవ్వకుండా నిరాశపరచడం కాంగ్రెస్ శ్రేణులు మునుగోడు ప్రజలు రైతాంగము జీర్ణించుకోలేకపోతున్నాదని మునుగోడు ప్రజల చిరకాల కోరిక ఈ ప్రాంతానికి మంత్రి ఉండాలని ఈ ప్రాంతం సాగు జలాలు రావాలని వైద్యము విద్య రంగము పరిశ్రమలు, రోడ్లు,అభివృద్ధి చెందాలంటే తరతరాల నుంచి వెనుకబడిన ఈ మునుగోడు ప్రాంతానికి మంత్రి ఉ ండవలసిందే అలాంటప్పుడే ఈ ప్రాంత ప్రజల రైతాంగ సమస్యలు పరిష్కారం అవుతావని పట్టుదల కృషి అభివృద్ధి సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సాధించిన మహానేత కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,కి మంత్రివర్గంలో స్థానం కల్పించకపోవడం దురదృష్టకరమని ఈ ప్రాంత ప్రజల మనోభావాలను కాంగ్రెస్ అధిష్టానం గమనించలేదని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి,ఉప ఎన్నికలలో ఈ ప్రాంతాన్ని అణు అణువునా చూశారని కరువు పీడిత ప్రాంతమైన ఈ మునుగోడు అభివృద్ధి జరగాలంటే అది కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి,తోటి సాధ్యమవుతున్నదని అభివృద్ధి చేయాలనే తపన పట్టుదల గల నాయకుడు మునుగోడు ఎమ్మెల్యే అని ఈ ప్రజల సంకల్పాన్ని నెరవేర్చిన వారు అవుతారని తరతరాల నుండి వెనుకబాటుతనము కరువు పీడిత ప్రాంతం రైతాంగ ఉద్యోగ పరంగా విద్యాపరంగా,అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలంటే అధిష్టానము గమనించి సామాజిక వర్గాన్ని దృష్టిలో పెట్టుకోకుండా మంత్రి పదవి ఇవ్వాలని యాదాద్రి జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ అధిష్టానానికి, ముఖ్యమంత్రివర్యులు బహిరంగ లేఖ రాయడం జరిగింది.

# ఎమ్మెల్యే బీర్ల పుట్టినరోజుకు కానుకగా నియోజక వర్గానికి 15 వందల కోట్లతో అబివృద్ధి

**- పది ఏళ్ల లో చేయని 18 నెలలో అబివృద్ధి సాధించిన బీర్ల.**
**- తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుతున్న బి.ఆర్.ఎస్.**
**- గత పదేళ్ల పాలనలో శిలాఫలకాలు వేయనీకే సరిపోయింది.**

ఆలేరు జూన్ 8 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని ముఖ్యఅతిథిగా భారీ బహిరంగ సభ గ్రాండ్ సక్సెస్ చేపించి ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.అది ఓర్చుకోలేక 10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేయలేని అభివృద్ధి మొన్న జూన్ ఆరో తారీఖున ఆయన జన్మదినం సందర్భంగా పిలిపించుకొని ఆలేరు నియోజకవర్గానికి 1500 కోట్లతో అభివృద్ధి పనులను తీసుకొచ్చి నియోజకవర్గ ప్రజలకు పుట్టినరోజు కానుకగా ఒక్క 18 నెలలలోనే మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలన్న సాధించారనీ కాంగ్రెస్ పార్టీ ఆలేరు పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఏజాస్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర చరిత్ర లో ఏ నియోజకవర్గం లోనైనా మీరు చేయలేని అభివృద్ధిని మన ఎమ్మెల్యే చేస్తున్నందుకు జీర్ణించుకోలేక తప్పుడు ప్రచారాలు,తప్పుడు ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారు.తెలంగాణ ప్రజలు మిమ్మల్ని నమ్మే పరిస్థితి లేదనీ, 10 ఏళ్లలో మీరు దోచుకున్న తెలంగాణ రాష్ట్ర సొమ్ము మొత్తం మీ నాయకుల దగ్గరనే ఉందన్నారు.మీలాగా జేబులు,ఫామ్ హౌస్ లో నింపుకోనికి అధికారంలోకి రాలేదని ఆరోపించారు.బంగారు తెలంగాణ అని చెప్పి రాష్ట్ర ప్రజలను మోసం చేసిన మీ నాయకుడు కెసిఆర్ ఆయన బాటలో నడుస్తున్న మీరు మీ వల్ల రాష్ట్రానికి గాని ఆలేరు నియోజకవర్గానికి గాని ఎలాంటి ఉపయోగం లేదనీ,మీతో కూడా ప్రజలకు ఎలాంటి ఉపయోగం లేదనీ, మీరు గత పది ఏళ్ల పాలనలో శిలాఫలకాలు వేయనీకే సరిపోయిందనీ,మీరు అభివృద్ధి చేయడంలో ఫెయిలయ్యారన్నారు.మీలాగా ఎలక్షన్ల ముందు మాటలు చెప్పి ప్రజలను తప్పుదోవ పట్టించడం కాంగ్రెస్ పార్టీ నైజం కాదనీ,మా చరిత్రలోనే లేదనీ,ముమ్మాటికి మాది ప్రజా ప్రభుత్వం ఈ ప్రజా పాలనలో ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందనీ అన్నారు.తప్పుడు జీవోలతో ప్రజలను గవర్నమెంట్ ను తప్పుదోవ పట్టించిన మీరు మా నాయకుల గురించి మాట్లాడుతుంటే నవ్వొస్తుందన్నారు.మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం జీవోలు సాంక్షన్ చేయించుకొని శిలాఫలకాలు వేపించి పనులు మొదలుపెట్టి పూర్తి చేసే వరకు ఊరుకునే ప్రభుత్వం కాదనీ,మాది 50 వేల ఓట్ల మెజారిటీతో మిమ్మల్ని ఓడగొట్టి ఇంట్లో కూర్చోపెట్టిన గాని మీకు బుద్ధి రాలేదనీ,రాబోవు ఎన్నికల్లో ప్రజలు మా ఎమ్మెల్యే లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపించుకొని అభివృద్ధి వైపే ప్రజలు నిలబడి మీకు తగిన బుద్ధి చెబుతారనీ



అన్నారు.గతంలో బహిరంగంగా మీరు మన నియోజకవర్గానికి తరుపున ఉన్న తపస్పల్లి రిజర్వాయర్ నుండి హరీష్ రావు తన నియోజకవర్గానికి మన నీళ్లు తీసుకుపోతునా,దద్దమ్మలాగా సూర్యాపేట బహిరంగ సభలో బహిరంగంగా అందర ముందు ఒప్పుకొని హరీష్ రావుకు తన నియోజకవర్గం పై ఉన్న ప్రేమను చాటుకుంటే మీరు మన నియోజకవర్గం మీద ప్రేమ లేదని మీ నోటితోటి చాటి చెప్పారనీ గుర్తు చేశారు.రానున్న మూడు సంవత్సరాలలో గంధ మల్ల రిజర్వాయర్ ను పూర్తి చేసి దాదాపు 50 లక్షల ఎకరాలకు సాగు త్రాగునీరు అందించి ఆలేరు చరిత్రలోనే ఎప్పటికి చిరస్థాయిగా శాసనసభ్యులుగా బీర్ల ఐలన్న నిలిచిపోవడం ఖాయం అని,ప్రజలు మీకు బుద్ధి చెప్పినా మీ వక్రబుద్ధి ఇంకా మార్చుకోలేకపోతున్నారనీ అన్నారు.తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని ప్రోత్సహించడం నేర్చుకోండి మీకు చేతనైతే ప్రభుత్వాలకు సలహాలు ఇవ్వండి అంతేగాని మీరు చేయలేని పని మేము చేస్తున్నందుకు అక్కసుతో బురదజల్లే ప్రయత్నాలు చేస్తే రానున్న రోజులలో ప్రజలు మిమ్మల్ని ఊర్లలోకి కూడా రానివ్వకుండా తరిమి తరిమి పొలిమేరలలోనే నిలబెట్టి కొడతారు జాగ్రత్త అని అన్నారు.మన ఆలేరు ప్రజలు చాలా చైతన్యవంతులు ప్రజలకు తెలుసు ఎవరు పనులు చేస్తున్నారు,ఎవరు మాటలతో సరిపెట్టుకున్నారు అని అది దృష్టిలో పెట్టుకొని ఇంకొకసారి ప్రజల ముందుకు వచ్చేటపుడు అన్ని విధాల ఆలోచించుకొని మాట్లాడాలని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎంఏ.ఏజాజ్,మండల అధ్యక్షులు కోండ్రజు వెంకటేశ్వరరాజు,మాజీ ఎంపీపీ గంధ మల్ల అశోక్,సింగిల్ విండో డైరెక్టర్ కట్టెగుముల సాగర్ రెడ్డి,బీజన భాస్కర్,చిలుకు కిష్టయ్య,జట్ట సిద్ధులు,ఎగ్గిడి మల్లయ్య,ఎండి.గౌస్,యూత్ నాయకులు ఊటుకూరు సురేష్,గాజుల దశరథ,దూడల రాజశేఖర్,కంసాని మహేష్,యూత్ అధ్యక్షులు బండపల్లి మహేష్,యూత్ ఉపాధ్యక్షులు అందే అఖిల్,చాడ రాజు,విద్యాసాగర్ రెడ్డి,బొంతపల్లి మధు,బాలు,మణికంఠ,కరుణాకర్ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# 1987-88 పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- విద్య బుద్ధులు నేర్పిన గురువులకు సన్మానం.**
**- 37 సంవత్సరాల క్రితం స్మృతులను జ్ఞాపకాలను నెమరవేసుకున్న విద్యార్థులు.**
**- పూర్వ విద్యార్థులందరికీ మెమొంటోల ప్రదానం.**

యాదాద్రి భువనగిరి జిల్లా జూన్ 08 (నిజం చెపుతాం)యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1987-88 పదోవ తరగతి బ్యాచ్ కు చెందిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని బోమ్మలరామరం మండలం మర్యాల గ్రామంలో ఇదే బ్యాచ్ కు చెందిన గుండు ముత్తయ్య గౌడ్ వ్యవసాయ క్షేత్రంలో ఆయన అధ్యక్షతన నడుమ ఆదివారం రోజు ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమాన్ని మర్యాల గ్రామ మాజీ సర్పంచ్ చీర శ్రీశైలం నేతృత్వంలో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ...37 సంవత్సరాల తరువాత ఒకచోట చేరి గత స్మృతులను జ్ఞాపకాలను గుర్తుచేసుకొని కుటుంబ సభ్యులతో కలిసి ఇలాంటి సమ్మేళనం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులు వారు చదువుకునే రోజుల్లో గడిపిన రోజులను గుర్తు చేసుకుని నెమర వేసుకోవడంతో పాటు ఒకరినొకరు ఆప్యాయతల మధ్య పరిచయం చేసుకోవడం జరిగింది.అనంతరం విద్యాబుద్ధులు నేర్పిన గురువులకు శాలువాలతో ఘనంగా సత్కరించడం జరిగింది. 1987-88 బ్యాచ్ పూర్వ విద్యార్థులందరికీ మెమొంటోల్లను అందజేశారు. విద్యార్థినీ




విద్యార్థులు వారు చదువుకున్న రోజుల్లో కొన్ని సంఘటనాలను యోగ క్షేమాలను అడిగి తెలుసుకుని చిన్ననాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో ముఖ్యంగా ఆ గ్రామ విద్యార్థినిలు భరతనాట్యం,కూచి పూడి,కథకళి వంటి కార్యక్రమాలు పూర్వ విద్యార్థులను ఆకర్షించాయన్నారు.ఈ ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులందరు వారి వారి కుటుంబ సభ్యులతో కలిసి సాయంత్రం వరకు సంతోషంగా గడిపారు.ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్, యాదగిరిగుట్ట దేవస్థానం ఏఈవో జీ.రఘు,ఎల్ఐసి ఏజెంట్ ఆర్.వెంకటయ్య,కోట చంద్రమౌళి (సీఎం), సత్తిరెడ్డి,శశినాద్,ఆర్ శ్రీనివాస్,షిక్కా గణేష్, పూర్వ విద్యార్థినిలు నీలిమ(యుఎస్ఐ), ఉమా కాత్యాయని,శ్రీలత,రాధిక,వసుధ,గురువులు విద్యావతి అందాలు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రివర్గ విస్తరణలో సామాజిక న్యాయానికి పెద్దపీట..బీసీ నేత జూకంటి..

రాజపేట,జూన్ 8(నిజంచెపుతాం)కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మంత్రివర్గ విస్తరణలో రెండు ఎస్సీ వర్గానికి, ఒక బీసీ వర్గానికి ప్రాతినిధ్యం కలిపిస్తూ సామాజిక న్యాయానికి పెద్దపీట వేయడం పట్ల బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జూకంటి ప్రవీణ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం రాజపేటలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ పార్టీ



కులగణన జరిపి అసెంబ్లీ లో ఆమోదింప చేసి కేంద్ర ప్రభుత్వ ఆమోదం కోసం పంపడం విప్లవాత్మకమైన చర్య అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం త్వరలో భర్తీ చేయబోయే యాదాద్రి పాలకమండలిలో,యూనివర్సిటీల వైస్ ఛాన్సర్,రాష్ట్ర సమాచార కమిషనర్ తదితర నామినేటెడ్ పోస్టుల్లో బీసీల ప్రాతినిధ్యం పెంచేలా చర్యలు తీసుకోవాలన్నారు.అదేవిధంగా రాష్ట్రంలో త్వరలో నిర్వహించబోయే స్థానిక సంస్థల ఎన్నికలను 42 శాతం బిసి రిజర్వేషన్లతో నిర్వహించాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# దేశంలో బీజేపీ పరిపాలనలో చేసిన అభివృద్ధిని వివరించిన: మండల పార్టీ అధ్యక్షుడు పెంబల్ల జానయ్య

మునుగోడు జూన్ 08 (నిజం న్యూస్): మునుగోడు మండల కేంద్రంలోని సత్యఫంక్షన్ హాల్ లో 11ఏళ్ల పరిపాలన గురించి మునుగోడు మండల పార్టీ అధ్యక్షులు పెంబళ్ల జానయ్య ఆధ్వర్యంలో మండల కార్యశాల నిర్వహించడం జరిగింది. మరియు పర్యావరణ పరిరక్షణ పురసించుకొని అమ్మ పేరు మీద మొక్కలు నాటడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా నాయకులు ఇంచార్జ్ బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ నియోజకవర్గ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ పాల్గొని మాట్లాడుతూ మునుగోడు ప్రజల గోడు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారానికి వచ్చిన తర్వాత ఆరు గ్యారెంటీ చేస్తామని చెప్పి ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం భారత ప్రధాని నరేంద్ర మోడీ సమర్ధవంతమైన నిర్ణయాత్మక నాయకత్వంలో భారతదేశం ప్రపంచంలోనే నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని అంతేకాకుండా వికాసిత్ భారత్ లక్ష్యం సహకారం దిశగా ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగుతుందని అయోధ్య రామ మందిరం నిర్మాణం 370 ఆర్టికల్ రద్దు సర్జికల్ స్ట్రైక్ ఆపరేషన్ సింధూర్ తోపాటు 2014 ముందు మన దేశంలో 36% ఉన్న పేదరికం గత 11 సంవత్సరాల మోదీ సుపరిపాలనలో 9 శాతం తగ్గిందని అదేవిధంగా డిజిటల్ చెల్లింపులలో ప్రపంచం మొత్తంలో మన దేశం వాటా 40 శాతం పెరిగిందని ఇలా ఎన్నో చరిత్రత్మక విజయాలతో మోదీ ప్రభుత్వం 11 సంవత్సరాలు విజయవంతం చేసుకున్న సందర్భంగా యావత్ భారతదేశం ప్రధానమంత్రికి అభినందనలు తెలుపుతుందని అన్నారు ప్రతి కార్యకర్త రేపు జరగబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎంపిటిసిలు సర్పంచులు



వార్డు మెంబర్లు గెలుపు కోసం కృషి చేయాలని దిశ నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమానికి బిజెపి జిల్లా కార్యదర్శి బొడిగె అశోక్ గౌడ్, రాష్ట్ర నాయకులు భవనం మధుసూదన్ రెడ్డి, బిజెపి జిల్లా అధికారి ప్రతినిధి మాదగోని నరేందర్ గౌడ్, తాజా మాజీ సర్పంచ్ పగిళ్ల బిక్షం, ప్రచార కార్యదర్శి బండారి యాదయ్య, మండల ప్రధాన కార్యదర్శిలు అక్కెనపల్లి సతీష్, పందుల యాదయ్య పార్టీ సీనియర్ నాయకులు, మండల పదాధికారులు, భూత్ అధ్యక్షులు, బూత్ ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి క్షీరాభిషేకం

ఆలేరు జూన్ 8 (నిజం చెపుతాం) యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండల పరిధిలోని శాయిగూడెం గ్రామంలో బిజెపి పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బైరి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు మరియు గ్రామ ప్రజలు ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటానికి శీరభిషేకం చేయడం జరిగింది.ఇందులో భాగంగా మహేందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామాలను అభివృధి చేసేది,పేద ప్రజల ఆకలి తీర్చేది కేంద్ర ప్రభుత్వమే,పేద ప్రజలకు ఇబ్బంది కలగకూడదని రాబోయే వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని 3 నెలల రేషన్ బియ్యం ప్రతి పేద వాని ఇంట్లో సన్న బియ్యం వండాలనీ,పేదవాని కడుపు నింపాలని ప్రతి రోజు పండగ కావాలి అనేది మోదీ ఆలోచన అని అన్నారు.ఒకేసారి మూడు నెలల రేషన్ పంపిణీ చేస్తున్న మోదీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.అలాగే రైతు సోదరులు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకుంటే పీఎం కిసాన్ అమౌంట్ మరియు ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి



వచ్చే పథకాలకు రైతులు అన్నిటికీ అర్హులు గా ఉంటారని రైతులకు మరొక్క సారి గుర్తు చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ వార్డ్ మెంబర్ బైరి నరసయ్య గౌడ్,గ్రామ ప్రధాన కార్యదర్శి కుండె గణేష్,గ్రామ బీజేవైఎం అధ్యక్షులు చింతకింది శ్రీధర్,గ్రామ కార్యదర్శి భీమగాని,సంపత్,ఆలేటి సందీప్,దంతూరి యాదగిరి,గొల్లపల్లి భాను,గ్యార రాజు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# సిపిఐ(ఎం) జిల్లాస్థాయి రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి...

**- సిపిఐ(ఎం) పట్టణ కార్యదర్శి కొదమగుండ్ల నగేష్.**

నేరేడుచర్ల జూన్, 8(నిజం చెపుతాం న్యూస్): జూన్ 10, 11, 12, తేదీలలో హుజూర్నగర్ పట్టణము లోజరుగు సిపిఐ(ఎం )పార్టీ జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ తరగతులు జయప్రదం చేయాలని సిపిఐ( ఎం ) నేరేడుచర్ల పట్టణ కార్యదర్శి కొదమ గుండ్ల నగేష్ కోరారు ఆదివారం సిపిఐ(ఎం )పట్టణ కమిటీ సమావేశంలో మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రభుత్వాల పనితీరు ప్రజా సంక్షేమాలు అమలు, విద్యార్థి యువజన కార్మిక కర్షక మహిళా సమస్యల పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజా సమస్యలపై ఈ మూడు రోజులు రాజకీయ శిక్షణ క్లాసులు జరుగుతాయని ఆ క్లాసులకు ఎంపిక చేసిన ప్రతినిధులు హాజరైజయప్రదం చేయాలని కోరారు ఆపరేషన్ కగార్ పేరుతో మావోయిస్టులను ను కాల్చి చంపడం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమని వెంటనే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని శాంతి చర్చలు జరపాలన్నారు. రాష్ట్రంలో రాజీవ్ యువ వికాసం, ఇందిరమ్మ



ఇండ్లు, అర్హులైన పేదవాడికి ఇవ్వాలని అన్నారు. రానున్న కాలం పోరాటాల కాలమని ప్రజా సమస్యలపై ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని అన్నారు. ఈ సమావేశానికి నీలా రామ్మూర్తి అధ్యక్షత వహించగా టౌన్ కమిటీ సభ్యులు పాతూరి శ్రీను, సట్టు శ్రీను, గుర్రం యేసు, దోరేపల్లి వెంకటేశ్వర్లు ,చెంచల కృష్ణవేణి, కొండా వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.


# శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి దేవాలయం భూమి పూజ కార్యక్రమం లో పాల్గొన్న పరమేశ్వర్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ జూన్ 8 (నిజం చెపుతా%శీ%)ఉప్పల్ డివిజన్ మల్లికార్జున నగర్ కాలనీ లో నిర్మించతలపెట్టిన మల్లన్న దేవాలయం భూమి పూజ కార్యక్రమం లో ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి పాల్గొన్నారు. మల్లికార్జునగర్ కాలనీ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి ఎల్లపుడు అండగా ఉంటానని పాల్గొన్నారుఈ కార్యక్రమంలో మల్లికార్జునగర్ కాలనీ అధ్యక్షులు సత్తి రెడ్డి ,చెన్ రెడ్డి రఘుపతి రెడ్డి,సల్ల ప్రభాకర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,నాగేష్,గాలయ్య ఓబుల్ రెడ్డి, నారాయణరెడ్డి నరసింహారెడ్డి, సమ్మయ్య,దీపక్,ప్రణయ్ బన్నీ, వేణు, గోపి పాల్గొన్నారు



# చోరీలు చేస్తున్న ఇద్దరి అరెస్ట్..

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 08 (నిజం చెపుతాం):–నిజామాబాద్ లో చోరీలకు పాల్పడుతున్న ఇద్దరిని అరెస్ట్ చేసినట్లు వన్ టౌన్ ఎస్ఎచ్ఓ రఘుపతి తెలిపారు. జగిత్యాలకు చెందిన షేక్ యామీన్ అలియాస్ సమీర్ (40), ఆదిలాబాద్ జిల్లాకు చెందిన సయ్యద్ ఫరూక్ (22), ఎంహెచ్ కు చెందిన సత్య బాసరలో ఓ ఇంటిని అద్దెకు తీసుకుని నిజామాబాద్ జిల్లాలో చోరీలకు పాల్పడుతున్నారు. యామీన్, గోపీ పట్టుబడగా సత్య పరారీలో ఉన్నాడని, వీరి నుంచి పలు వస్తువులు స్వాధీనం చేసుకున్నారు.



# మానవత్వం చాటుకున్న మఠంపల్లి ఆటో యూనియన్ సభ్యులు

హుజూర్ నగర్ జూన్ 8 నిజం చెప్పుతాం న్యూస్ సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ మున్సిపాలిటీ పరిధిలో 14వ వార్డు తిలక్ నగర్ కు చెందిన గొర్రె వీరబాబు ఇటీవల కాలంలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మఠంపల్లి ఆటో యూనియన్ అనారోగ్యంతో మృతిచెందిన గొర్రె వీరబాబు చిత్రపటానికి పూలమాల లేసి కుటుంబానికి/ భార్య వీర కుమారికి తమ వంతు సహాయంగా 5000 రూపాయలు రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ అధ్యక్షుడు హుస్సేన్ అధ్యక్షతన మఠంపల్లి ఆటో యూనియన్ వారు ఆర్థిక సహాయం అందించడం జరిగిందిఈ సందర్భంగా హుజూర్ నగర్ రాజీవ్ గాంధీ ఆటో యూనియన్ అధ్యక్షులు షేక్ హుస్సేన్ మరియు మఠంపల్లి ఆటో యూనియన్ టీ జోష్ మాట్లాడుతూ గొర్రె వీరబాబు అనారోగ్యం కారణంగా ప్రైవేట్ హాస్పటల్ చేర్పించిన సమయంలో 5 లక్షల రూపాయల వరకు ఖర్చుచేసిన ఫలితం లేకుండా పోయిందని, ప్రభుత్వం కూడా స్పందించి ఆటో యూనియన్ కార్మికులకు హెల్త్ కార్డు లాంటివి ఇస్తే కొంతవరకు కార్మికులకు మేలు చేసినట్లు అవుతుందని అన్నారు. అదేవిధంగా మఠంపల్లి ఆటో యూనియన్ వారు 5000 రూపాయలు మొత్తాన్ని



ఆటో కార్మికుల సమక్షంలో వారి కుటుంబానికి అందించడం జరిగిందిఈ కార్యక్రమాల్లో డిఎస్ఆర్ ట్రస్ట్ చైర్మన్ దగ్గుపాటి బాబురావు గొర్రె నరసింహారావు గొర్రె నాగరాజ్ మరియు మఠంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షుడు టి జోష్ ప్రధాన కార్యదర్శి బాలస్వామి సహాయ కార్యదర్శి ఎస్కె హుస్సేన్ పాలెం కోశాధికారి హుస్సేన్ పాలెం గౌరవ అధ్యక్షుడు రామయ్య గుల్లపల్లి గోపి సలహాదారుడు విజయ్ తదితరులు పాల్గొన్నారు

# శ్రీ లక్ష్మీ గణపతి సతీష్ సమేత నవగ్రహముల కీర్తి ధ్వజస్తంభ విమాన శిఖర ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి ఏనుగు సుదర్శన్ రెడ్డి

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్జూన్ 8 (నిజంచెపుతాం)మేడ్చల్ నియోజకవర్గం ఘట్కేసర్ మండలం పోచారం మున్సిపల్ చౌదరిగుడ ఓయు కాలనిలో శ్రీ లక్ష్మీ గణపతిబిస్వామి వారు, సతీసమేత నవగ్రహములు కీర్తి ధ్వజస్థంభ విమాన శిఖర ప్రతిష్ఠా మహోత్సవ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఎమ్మెల్యే కాంటెస్టడ్, మాజీ ఎంపీపి ఏనుగుబిసుదర్శన్బిరెడ్డి ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతు ఓయు కాలనిలో హిందు ఐక్యతను చాటి చెప్పె విధంగా ఈ దేవాలయ నిర్మాణము చెసినందుకు కాలని ప్రజలకు సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలియజేసారు, ఆ భగవంతుని ఆశీర్వాదముతో నా వంతు భక్తిగా ధ్వజస్తంభాన్ని విరాళంగా ఇవ్వడం సంతోషంగా ఉందని, ఇలాంటి ధార్మిక కార్యక్రమాలలో పాలు పంచుకోవడం నా అదృష్టంగా భావిస్తున్నాను అని తెలియజేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు కోంపల్లి మోహన్ రెడ్డి, జిల్లా యువమోర్చ అధ్యక్షులు పవన్ రెడ్డి,



రాష్ట్ర మహిళ మోర్చ నాయకురాలు విజయ లక్ష్మి, ఘట్కేసర్ మున్సిపాలిటీ ప్రధకార్యదర్శి చెల్లక శ్రీధర్, పోచారం మున్సిపల్ సినియర్ నాయకులు వీరారెడ్డి, వెంకటెష్ పటేల్, బాలు యాదవ్,గుండె నరేష్,అనిల్ గౌడ్, వంశి తదితరులు పాల్గొన్నారు...

# వికాసియన్స్ రూరల్ – అర్బన్ డెవలప్మెంట్ నూతన సొసైటీ ఏర్పాటు...

**- వికాస్ యన్స్ నియర్ కళాశాల 93 - 95 సంవత్సరంపూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో**
**- సమాజ సేవకై వికాసియన్స్ రూరల్ %డ% అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ.**
**- అధ్యక్షుడిగా డాక్టర్ రాపోలు కరుణాకర్.**

నేరేడుచర్ల జూన్, 8(నిజం చెపుతాం న్యూస్):వికాస్ జూనియర్ కళాశాల 93–95 పూర్వ విద్యార్థుల ఏర్పాటు చేసుకున్న వికాసియన్స్ రూరల్ అండ్ అర్బన్ డెవలప్మెంట్ సొసైటీ ప్రారంభోత్సవ సమావేశం నిర్వహించుకోవడం జరిగింది ఈ సమావేశంలో సమాజ సేవకై ప్రతి సంవత్సరం మూడు నెలలకు ఒక హెల్త్ క్యాంపు చొప్పున సంవత్సరంలో నాలుగు క్యాంపులు కండక్ట్ చేస్తూ అదే విధంగా విద్యారంగంలో అవసరమైన మేరకు పేద విద్యార్థులకు తమ వంతు సహాయం అందించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నారు నెలవారి సభ్యత్వ రుసుముతో నిధులను ఏర్పాటు




చేసుకుంటున్నారు. ఈ సొసైటీకి వికాస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ సుధాకర్ ఆధ్వర్యంలో డాక్టర్ కరుణాకర్ సొసైటీ అధ్యక్షుడుగా గంధం జానయ్య జనరల్ సెక్రటరీగా వెంగళరావు కోశాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు సభ్యులుగా అన్నపూర్ణా, గెల్లి రాంప్రసాద్ పాల్గొన్నారు.

# నిజామాబాద్లో ఉచితంగా చేప మందు పంపిణీ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 08 (నిజం చెపుతాం):–మృగశిరను పురస్కరించుకుని నిజామాబాద్లోని బోధన్ రోడ్ బస్టాండ్ సమీపంలో ఆదివారం చేప మందు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి సుమారు 2 వేల మంది తరలి రాగ హకీమ్ మహమ్మద్ చేపల మందును ప్రజలకు పంపిణీ చేశారు. ఈ ఔషధాన్ని చేప మందుగా తమ కుటుంబం ఎన్నోయేళ్ల నుంచి ప్రజలకు పంపిణీ చేస్తోందని మహమ్మద్ తెలిపారు.

# శివాజీ విగ్రహ ఆవిష్కరణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 08 (నిజం చెపుతాం):–చత్రపతి శివాజీ సేవాసమితి ఆధ్వర్యంలో నిజామాబాద్ శివారులోని బోర్గాం చౌరస్తాలో అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో విద్యా భారతి దక్షిణ భారత మధ్య క్షేత్ర మంత్రి లక్ష్మణరావు, ఆర్ఎస్ఎస్ నగర కార్యవాహ సత్యం, శివాజీ సేవా సమితి అధ్యక్షుడు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# క్లబ్ భవనం వేలంపాట వ్యవహారంలో ఎమ్మెల్యే, అధికారులు జోక్యం చేసుకోవాలి

కోదాడ, జూన్ 08( నిజం చెపుతాం ) కోదాడ పబ్లిక్ క్లబ్ భవనం వేలంపాట పేరుతో చేతులు మారుతున్న కోట్లాది రూపాయల వ్యవహారంలో స్థానిక ఎమ్మెల్యే, రెవెన్యూ అధికారులు జోక్యం చేసుకోవాలని కోదాడ పబ్లిక్ క్లబ్ శాశ్వతసభ్యులు కొల్లు వెంకటేశ్వరరావు డిమాండ్ చేసారు. కోదాడలో విలేకరులతో మాట్లాడుతూ క్లబ్ భవనం చుట్టూ నిర్మించిన ప్రహరీ లోపల పెద్ద చెరువు ఎఫ్టీఎల్, బఫ్ఫర్ జోన్ భూమి ఉన్నదని, దాన్ని అమ్మకం, కొనుగోళ్లు చేయడం చట్టరీత్యా చెల్లుబాటు ఎలా అవుతుందని ప్రశ్నించారు. క్లబ్ నిర్వాహకులు 3కోట్ల 25లక్షలకు విక్రయించాలని నిర్ణయించుకోగా వేలంపాటలో పాల్గొన్న ఏకైక వ్యక్తి కేవలం ఒక్క లక్ష అదనంగా అంటే 3కోట్ల 26లక్షలకు కొనుగోలు చేశాడంటే ఇందులో ఏదో గూడుపుఠాని దాగి ఉన్నదన్న అనుమానాలు వ్యక్త మవుతున్నాయని ఆరోపించారు. కొన్న వ్యక్తి సర్వే నంబర్లు, నాలా పర్మిషన్ తదితర విషయాలపై స్పష్టత ఇవ్వకపోవడం గమనించాలని




చెప్పారు. పైకి వేలంపాట అని బొంకుతున్నప్పటికీ లోపల మరేదో ఆర్థిక నేరాలకు పాల్పడుతున్నట్లు అనుమానాలు ఉన్నందున స్థానిక ఎమ్మెల్యే, రెవెన్యూ అధికారులు సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను పబ్లిక్ క్లబ్ సభ్యులు, ప్రజల ముందు ఉంచాలని డిమాండ్ చేసారు.

# శివాజీని ఆదర్శంగా తీసుకోవాలి: లక్ష్మణరావు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 08 (నిజం చెపుతాం):–శివాజీ జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని పిల్లలను పెంచాల్సిన బాధ్యత తల్లిదండ్రులపై ఉందని విద్యా భారతి దక్షిణ మధ్య క్షేత్ర కార్యదర్శి అయాచితుల లక్ష్మణరావు అన్నారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ నగర శాఖ ఆధ్వర్యంలో ఆదివారం హిందూ సామ్రాజ్య దినోత్సవాన్ని నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గురువుల పరంపరలో ప్రతి యుగంలో మహానుభావులు ఉద్భవించారని తెలిపారు.




# నిజామాబాద్ జిల్లాలో కరోనా కేసు

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి, జూన్ 08 (నిజం చెపుతాం):–నిజామాబాద్ జిల్లాలో మొదటి కరోనా పాజిటివ్ కేసు నమోదైంది. ఓ కాలనీకి చెందిన వ్యక్తికి రెండు రోజులుగా జ్వరం, దగ్గు, ఆయాసం రావడంతో శనివారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి(జీజీహెచ్)కు చికిత్స



నిమిత్తం వచ్చారు. వైద్యులు ర్యాపిడ్ టెస్ట్ చేసి కరోనా పాజిటివ్గా నిర్ధారించారు. ప్రస్తుతం చికిత్స పొందుతున్నాడు. అతని కుటుంబ సభ్యులకు నేడు ర్యాపిడ్ టెస్టు నిర్వహించనున్నట్లు ఆసుపత్రి వైద్యులు తెలిపారు.

# మాడ్గుల మండల కేంద్రంలో బడిబాట కార్యక్రమం

మాడ్గుల జూన్ 08 (నిజం చెపుతాం):మాడ్గుల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఆదివారం మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం నిర్వహించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుదర్శన్,ఉపాధ్యాయులు దేవయ్య



చెప్పారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి గ్రామంలో ర్యాలీ నిర్వహిస్తూ ప్రైవేట్ పాఠశాలలు వద్దు,ప్రభుత్వ పాఠశాలలు ముద్దు, డబ్బులు ఎందుకు దండగా, ప్రభుత్వ పాఠశాలలు ఉండగా అనే నినాదంతో ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు పంపే విధంగా తల్లిదండ్రులను చైతన్యం చేశారు. ఈ సందర్భంగా గత మూడు రోజుల నుండి ఉపాధ్యాయులు ప్రతి ఇల్లు తిరుగుతూ చదువుతున్న విద్యార్థుల వివరాలను, పాఠశాలలకు వెళ్ళని విద్యార్థులు వివరాలను సేకరించినట్టు వారు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లక్ష్మి, హేమలత, లేక, కిరణ్ సుధాకర్ రమేష్,రవీందర్, అజయ్ రాథోడ్ శశిరేఖ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సూర్యాపేట జిల్లా సైనిక గ్రూప్ ఇంచార్జిగా జక్కుల వేణు

హుజూర్ నగర్,జూన్8,(నిజం చెపుతాం): రెండు తెలుగు రాష్ట్రాలలో మధ్యతరగతి కుటుంబానికి చెందిన సెంట్రల్ గవర్నమెంట్ జాబ్స్ - స్టేట్ పోలీస్ జాబ్స్ కి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులకు ప్రతిరోజు చదువుకోవడానికి పిడిఎఫ్, అలాగే జిల్లా వారీగా బుక్స్, షూస్, డొనేట్ చేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా సేవలు అందిస్తున్న సైనిక గ్రూప్ నుంచి ఇప్పటిదాకా 175 మందికిపైగా భారత సైన్యంలో ఉద్యోగాలు సాధించడం జరిగింది అలాగే తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి జిల్లాలకు ప్రతి జిల్లా నుంచి ఒక ఇన్చార్జి నియమించడం జరిగింది. అదేవిధంగా .. హుజూర్నగర్ గ్రామం హుజూర్నగర్ మండలం కు చెందిన జక్కుల వేణు ను సూర్యాపేట జిల్లా ఇన్చార్జిగా నియమించడం జరిగింది.. సూర్యాపేట నుంచి స్టేట్ పోలీస్ జాబ్స్, ఆర్మీ సెంట్రల్ గవర్నమెంట్ జాబ్స్ కి ప్రిపేర్ అయ్యే అభ్యర్థులు ఎవరైనా ఉంటే



సూర్యాపేట ఇంచార్జ్ జక్కుల వేణు 6304809080 నెంబర్ కు వాట్సాప్ లో మీ పూర్తి డీటెయిల్స్ పంపించండి మిమ్మల్ని మా సైనిక గ్రూపులో యాడ్ చేయడం జరుగుతుంది.. అలాగే మీకు బుక్స్ షూస్ కూడా ఇవ్వటం చేయడంజరుగుతుంది

# ఘనంగా సూదిని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు

మాడ్గుల జూన్ 08 (నిజం చెపుతాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు సూదిని శ్రీనివాస్ రెడ్డి జన్మదిన వేడుకలు హైదరాబాదులోని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నివాసంలో గ్రామస్తులతో కలిసి ఆదివారం కొలహాలంగా నిర్వహించారు.ఈ మేరకు ఏర్పాటు చేసిన కేకును ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తో కలిసి ఆయన కేక్ కట్ చేశారు.అనంతరం పలువురు నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డిని స్వీట్లు తినిపించి శాలువతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ జన్మదిన వేడుకలలో పిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్ గౌడ్,కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గదేమోని దళపతి గౌడ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు సూదిని కొండల్ రెడ్డి,రాజమోని జంగయ్యయాదవ్, కొప్పుల వెంకటయ్య గౌడ్, పబ్బు యాదయ్య గౌడ్, మాజీ సర్పంచ్ పల్లేటి బుచ్చయ్య బొడ్డు



శంకర్,ఎరుకలి శివకుమార్ గౌడ్, ఆర్ఎంపీ డాక్టర్ పెంటమల్ల శ్రీశైలం,బొడ్డు యాదయ్య,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గత ఎనిమిది సంవత్సరాల లీకేజీ డ్రైనేజీలను రిపేరు చేయించిన రవి యాదవ్...





శేరిలింగంపల్లి, జూన్ 08 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - శేర్లింగంపల్లి 106 డివిజన్ రాజీవ్ గృహకల్పలో గత ఎనిమిది సంవత్సరాల నుండి రోడ్లమీద ఇండ్ల నుండి డ్రైనేజీ నీరు లీకేజీ అయి పారుతుండడంతో స్థానిక కాలనీవాసులు అనేక రోగాల పాలైన జిహెచ్ఎంసి అధికారులు పట్టించుకున్న పాపాన కాలనీవాసులో వాపోయారు, ఏంది మీది సంవత్సరాలుగా కాలనీవాసులు ఇబ్బంది పడుతుంటే కొంతమంది మహిళలు డ్రైనేజీ పనులను అడ్డుకున్నారు, దీంతో స్థానిక కాలనీవాసులు సంబంధిత పోలీసులను పిలిపించి శాంతియుతంగా పనులు జరిపించుకోవాలని గత ఎనిమిది సంవత్సరాల నుండి రోడ్ల నుండి మురుగునీరు ప్రవహిస్తున్న వాళ్లు చేసేది మంచి పని అని అడ్డుకున్న మహిళలను మందలించారు, దీంతో మహిళలు తమ ఇండ్లలోకి వెళ్లిపోయారు, అనిల్, దీప, ఎల్లేష్, భక్తరాజు, లలిత మ్మ, లతోపాటు 30 మంది మహిళలు ఉదయం నాలుగు గంటల వరకు పనులు పూర్తయ్యేంత వరకు వేచి ఉన్నారు.

# నూతన మంత్రిని అభినందించిన ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి

జడ్చర్ల మే9, (నిజం చెపుతాం)తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా, మక్తల్ శాసనసభ్యులు శ్రీ డా. వాకిటి శ్రీహరిని, ప్రమాణస్వీకారం చేసిన అనంతరం జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఆత్మీయ అలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అభివృద్ధికి అన్ని విధాలా సహకరించాలని మంత్రిని కోరారు.



# ముదిరాజ్ భవన్ భూమిపూజలో పాల్గొన్న కాట శ్రీనివాస్ గౌడ్

అమీన్పూర్ జూన్ 8(నిజం చెపుతాంసంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలో అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అమీన్‌పూర్ గ్రామంలో ముదిరాజ్ భవన్ భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాట శ్రీనివాస్ గౌడ్ పాల్గొని భూమిపూజ నిర్వహించారు.కాట శ్రీనివాస్ మాట్లాడుతూ, "సామాజికంగా వెనుకబడిన వర్గాల అభివృద్ధికి ముదిరాజ్ భవన్ వంటి అవసరమైన వసతులు ఎంతో అవసరం. ఈ భవన్ నిర్మాణం స్థానికుల సమాజాభివృద్ధికి తోడ్పడుతుంది" అని అన్నారు.కార్యక్రమంలో స్థానిక నాయకులు, ముదిరాజ్ సంఘాల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై



భూమిపూజ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# వాకిటి శ్రీహరికి మంత్రి పదవి ఇవ్వడంపై హర్షం వ్యక్తం చేసిన బీసీ సమాజ్..

మహబూబ్ నగర్ మే9, (నిజం చెపుతాం)మక్తల్ శాసనసభ్యుడు వాకిటి శ్రీహరికి రాష్ట్ర మంత్రిగా అవకాశం కల్పించడం పట్ల బీసీ సమాజ్ రాష్ట్ర కార్యదర్శి మరియు ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు మోడల శ్రీనివాస్ సాగర్ ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశాడు..తెలంగాణ రాష్ట్రంలో ఏకైక ముదిరాజ్ ఎమ్మెల్యేగా ఉన్న బీసీ బిడ్డ వాకిటి శ్రీహరిని గుర్తించి మంత్రి పదవి ఇవ్వడంపై కాంగ్రెస్ అధినాయకత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ రాహుల్ గాంధీ




ఆలోచన మేరకు బీసీలకు ప్రాతినిధ్యం దక్కడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు..ఇంకా ఖాళీగా ఉన్న మూడు మంత్రి పదవులలో కనీసం రెండు స్థానాలు ఎంబీసీలకు కేటాయించి గతంలో కాంగ్రెస్ పార్టీ బసవరాజు సారయ్య, నరసప్ప లాంటి ఎంబిసి లకు సరియైన గుర్తింపు అప్పట్లోనే ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ మంత్రిమండలిలో సముచిత స్థానం కల్పించి బీసీల పక్షపాతిగా నిలవాలని శ్రీనివాస్ సాగర్ కోరారు..

# మెగా మెడికల్ క్యాంప్ ను సందర్శించిన శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ వి.జగదీశ్వర్ గౌడ్ ..

శేరిలింగంపల్లి, జూన్ 08 నిజం చెపుతాం ( శ్రీకాంత్ ) : - ఈరోజు హఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని రామకృష్ణ నగర్ నందు కిమ్స్ హాస్పిటల్ మరియు శ్రీనివాస స్పెషాలిటీ హాస్పిటల్ సౌజన్యంతో రామకృష్ణ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపును ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు అనంతరం నిర్వాహకులను,వైద్యులను అభినందించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతు..ఎంతో మంది వ్యాధిని గుర్తించలేక వైద్యానికి దూరమవుతూ అనేక రోగాల బారిన పడుతున్నారని,రోగికి వచ్చిన వ్యాధిని గుర్తించలేక హాస్పిటల్‌కి వెళ్లే స్థోమత లేక దుర్భరమైన జీవితం గడుపుతూ ప్రాణాలను పోగొట్టుకుంటున్నారని విచారం వ్యక్తం చేశారు.కుటుంబ పోషణలో భాగంగా రోజు కూలి పనులకు వెళ్లి సరైన ఆహారం లేక ఈ కాలుష్యం వలన రోగాల బారిన పడుతున్నారని,అలాంటి వారికి ఈరోజు కాలనీ వాసుల ఆధ్వర్యంలో ఉచితంగా వైద్య సేవలు అందించడం చాలా గొప్ప పరిణామం అని అన్నారు..ఈ



కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి,నియోజకవర్గ నాయకులు నాగేశ్వర రావు,బాలకృష్ణ,వాల హరీష్,సురేష్ బాబు,ప్రసాద్ రెడ్డి,కృష్ణ రెడ్డి,రాధ కృష్ణ,వెంకట్రాంరెడ్డి,అజయ్ కుమార్,శంకర్ రాజ్,విష్ణు తదితరులు పాల్గొన్నారు%ా

# ఆపదలో ఆదుకుంటున్న మాజీ ఏఎంసీ చైర్మన్

## - బట్టు కిషన్ రెడ్డి..

మాడ్గుల జూన్ 08 (నిజం చెబుతాం):మాడ్గుల మండలంలోని కొలుకులపల్లి గ్రామానికి చెందిన ఏనుక శేఖర్ గత సంవత్సర కాలం నుండి అనేక రకాల వ్యాధులతో బాధపడుతూ ఆర్థికంగా ఇబ్బంది పడుతుండడంతో అదే గ్రామానికి చెందిన ఎనుక శ్రీశైలం ద్వారా విషయం తెలుసుకున్న మాజీ ఏఎంసి చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి ఆదివారం బాధిత కుటుంబాని పరామర్శించి వ్యక్తిగతంగా 5వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని వైద్య ఖర్చుల నిమిత్తం అందజేశారు. అదేవిధంగా ఎనుక శేఖర్ కుటుంబం గూడు లేని దీనావ స్థితిలో ఉండడంతో గమనించిన మాజీ ఏఎంసీ చైర్మన్ బట్టు కిషన్ రెడ్డి ప్రభుత్వ పరంగా ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు



చేయిస్తానని శేఖర్ భార్య వెంకటమ్మకు అన్ని విధాలుగా అండగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు శ్రీశైలం, చెన్నకేశవులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ దళిత సిల్ట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్మికులకు సన్మానం...

గండిపేట్, జూన్ 8 (నిజం చెపుతాం): తెలంగాణ దళిత సిల్ట్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి (జలమండలి) కార్మికులకు లకిడికాపూల్ లోని ఆదివారం సన్మానించారు. ఈ సందర్భంగా తెలంగాణ దళిత సిల్టు ఓనర్స్ అసోసియేషన్



అధ్యక్షుడు మామిడి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి రామ చందర్, అడ్వైజర్ తీగుళ్ల విజయ్ కుమార్ లు నాంపల్లి కార్వాన్ నియోజకవర్గ పరిధిలోని కార్మికులకు సన్మానించారు. ఈ కార్యక్రమంలో కైలాష్, సురేష్, సుబ్రహ్మణ్యం తో పాటు కార్మికులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడు..

## - కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంగ మధు ముదిరాజ్ షాద్ నగర్ నియోజకవర్గం.

షాద్ నగర్ జూన్ 8 (నిజం చెపుతాం )బీతొలిసారి గెలిచిన ఆ ముదిరాజ్ ఎమ్మెల్యే ఆశలు ఫలించాయి. ఇన్నాళ్లు ఊరించిన ఆ మంత్రి పదవి ఎట్టకేలకు వరించింది.సామాజిక సమీకరణాలు కూర్పు నాటి సర్పంచ్‌ను కేబినెట్ మంత్రి వరించింది.ఏది ఏమైనా ఎట్టకేలకు మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కడంతో ముదిరాజ్ సంఘాలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా మంగ మధు మాట్లాడుతూ బీసీ సామాజిక వర్గం నుంచి మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి కేబినెట్ బర్త్ వరించిందనీ



రాష్ట్రంలోనే బలమైన ముదిరాజ్ సామాజికవర్గం నుంచి గెలిచిన వాకిటి శ్రీహరి.. తొలిసారి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.కాంగ్రెస్ పార్టీ తరపున ముదిరాజ్ సామాజికవర్గం నుంచి గెలిచిన ఒక్కగానొక్క ఎమ్మెల్యే కావడం ఆయనకు వరంగా మారింది. తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా బీసీల్లో ముదిరాజ్ సామాజికవర్గం చాలా బలంగా ఉంది.పార్లమెంట్ ఎన్నికల వేళ మక్తల్‌లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రచార సభ నిర్వహించిన సందర్భంగా ఎంపీ అభ్యర్థిని గెలిపిస్తే ముదిరాజ్ ముద్దుబిడ్డ ఎమ్మెల్యే శ్రీహరిని మంత్రిని చేస్తానని హామీ ఇచ్చారు. రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాడని కాంగ్రెస్ పార్టీకి సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వాకిటి శ్రీహరి గారికి ప్రత్యేక అభినందనలు తెలుపుతున్నారు.

# ఇర్విన్ లో రిజర్వాయర్ నిర్మించొద్దని ఎమ్మెల్యే కసిరెడ్డికి వినతి

మాడ్గుల జున్ 08 (నిజం చెపు తాం):మాడ్గుల మండలంలోని ఇర్విన్ గ్రామంలో 1240 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించే అతిపెద్ద రిజర్వాయర్ నిర్మించడం వలన సన్న,చిన్న కారు రైతుల భూములు కోల్పోయి బతుకు తెరువు కరువుతోందని గ్రామ స్థానిక నాయకులతో కలిసి రైతులు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి హైదరాబాదులోని ఆయన నివాసంలో వినపత్రం అందజేసినట్టు భూములు కోల్పోతున్న రైతులు చెప్పారు.ఈ మేరకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి అందజేసిన వినతిపత్రంలో మా భూములలో రిజర్వాయర్ నిర్మించొద్దని సాధ్యం కానీ పరిస్థితులలో నిర్మాణం చేపడితే ప్రభుత్వ వ్యాలివేషన్ ప్రకారంగా భూములు కోల్పోయే రైతులకు మూడు రెట్లు నష్టపరిహారం చెల్లించాలని, భూములు కోల్పోయే రైతు కుటుంబాల్లో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే కత్తిరెడ్డి నారాయణరెడ్డి కి అందజేసినట్టు వారు తెలిపారు. అందుకు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మీ సమస్యను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయి భూములు కోల్పోయే రైతులకు తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లవేళలా కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చినట్టు భూ బాధితులు చెప్పారు.ఈ కార్యక్రమంలో



మాజీ జెడ్పిటిసి పగడాల రవితేజ, కల్వకుర్తి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదెమోని దళపతి గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సూదిని శ్రీనివాస్ రెడ్డి,యారం జార్జిరెడ్డి,బొడ్డు యాదయ్య,కొప్పుల వెంకటయ్య గౌడ్,పబ్బు యాదయ్య గౌడ్,బొడ్డు శంకర్,పందుల వెంకటయ్య గౌడ్,పాలకూర్ల శ్రీను, గుండె వెంకటయ్య, ఎరుకలి శివకుమార్ గౌడ్, ఆర్ఎంపీ డాక్టర్ పెంటమల్ల శ్రీశైలం, మాదాసు వెంకటయ్య, రైతులు కడారి మల్లయ్య, అంజయ్య,పర్వతాలు,వెంకటయ్య, కొండల్,శ్రీశైలం, కృష్ణయ్య,వెంకటయ్య, కంచుకట్ల లక్ష్మయ్య, బొమ్మల రాములు,సూదిని అంజన్ రెడ్డి,పాలకుర్ల యాదయ్య తదితర రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

Printed, Published and Owned by KAMELLA KANTHAIAH Printed at CHAITHANYA PUBLICATIONS, H.No. 1-132,Sai Baba Theatre Road, Huzurnagar, Dist:Suryapet-508204, Telangana., and Published at H.No. 2-166,Yepala Singaram (V), Huzurnagar (M), Suryapet-508204,Telangana. Editor: KAMELLA KANTHAIAH. RNI. No:TELTEL/2022/83478. Cell:9848581888. Email Id: varshaspurthi@gmail.com.

# కోనాయిగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల శంకుస్థాపన

పాలేరు జూన్ 08 ( నిజం చెపుతాం న్యూస్) ది. 8-6-2025న కోనాయిగూడెం గ్రామంలో మరికొన్ని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కు నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ వెన్నెపూసల సీతారాములు ముఖ్య అతిథులుగా విచ్చేసి వారి చేతుల మీదుగా శంకుస్థాపన చేయడం జరిగింది. అందులో భాగంగా గ్రామస్తులు వాళ్ళ సొంతింటి కల నెరవేరుతుందని ఆనందం వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలోఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య, నేలకొండపల్లి మండలం బీసీ సెల్ అధ్యక్షులు గుడి బోయిన వెంకటేశ్వర్లు, కోనాయి గూడెం ఇందిరమ్మ కమిటీ సభ్యులు మాజీ సర్పంచ్ తురక పాపయ్య, మాజీ ఎంపిటిసి కొమ్మినేని పుష్పావతి, కోనాయిగూడెం మాజీ సర్పంచ్ పెంటమల్ల పుల్లమ్మ, ఖమ్మం జిల్లా ఎస్సీ సెల్ కన్వీనర్ జంగం లక్ష్మీనారాయణ, పాకనాటి కన్నా రెడ్డి, మేకల వెంకటేశ్వర్లు, కొమ్మినేని విజయ్ బాబు,, ఆనం వెంకట్ రెడ్డి వడ్లమూడి నరసయ్య, పగడాల సైదులు స్థానిక స్కూల్



చైర్మన్ కుమ్మరి నాగమణి రామిశెట్టి శీను లింగన్న బోయిన వీరస్వామి కాంగ్రెస్ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల కూలి గాయాల పాలైన విద్యార్థికి పరిమర్శించి ఆర్థిక సాయం చేసిన ప్రజా ట్రస్ట్ మోహన్ రావు పటేల్

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో జూన్ 08 (నిజం చెపుతాం)ఇటీవలే అంతర్నీ గ్రామంలో "బడిబాట" కార్యక్రమానికి వెళ్లినటువంటి విద్యార్థులు ఆటలాడుతున్న సమయంలో శిథిల వ్యవస్థలో ఉన్నటువంటి ప్రభుత్వ పాఠశాల కూలి నలుగురు విద్యార్థులకు తీవ్రంగా గాయాలు కావడం జరిగింది అందులో నుండి సాయికుమార్ అనే విద్యార్థికి తీవ్ర గాయాలు కావడం వల్ల ఈరోజు మోహన్ రావు పటేల్ గారు బైంసా పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి ఆ విద్యార్థికి పరామర్శించడం జరిగింది . అదేవిధంగా ఆర్థికసాయం చేయడం జరిగింది నెల రోజులకు సరిపోయే విధంగా బియ్యం ఇవ్వడం జరిగింది. మోహన్ రావు పటేల్ మాట్లాడుతూ ఇలాంటి విపత్కర సంఘటనలు జరిగినప్పుడు ప్రజా ట్రస్ట్ మీకు అండగా ఉంటదని భరోసా కల్పించడం జరిగింది. ప్రభుత్వ యంత్రాంగం



చేసినటువంటి తప్పు ఈరోజు పసి పిల్లోడికి శాపంగా మారిందని తీవ్రంగా ఖండించడం జరిగింది ప్రభుత్వం వెంబడి స్పందించి పూర్తి బాధ్యతలు తీసుకొని పిల్లవాడికి మెరుగైన చికిత్స అందించాలి. ఎక్స్గ్రేషన్ ప్రకటించాలని తెలపడం జరిగింది

# గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి మాధురి

పాలేరు, జూన్ 08 ( నిజం చెపుతాం న్యూస్)ది.08-06-2025నసోమవారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామం నందు గంగమ్మ తల్లి జాతరలో పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ సమాచార రెవెన్యూ శాఖ మంత్రి సతీమణి పొంగులేటి మాధురి మేడం.ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం గ్రామంలో భక్తుల ఆనందోత్సాహాల మధ్య అంగరంగ వైభవంగా జరుగుతున్న కార్యక్రమంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సతీమణి పొంగులేటి మాధురి మేడం పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండలం మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శాఖమూరి రమేష్, శాఖమూరి శ్రీదేవి, నెల్లూరు భద్రయ్య, బచ్చలకూరి నాగరాజు, మామిడి వెంకన్న, కుక్కల హనుమంతరావు,



కాంగ్రెస్ మండల నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్న భక్తులు పాల్గొనడం జరిగింది.

# సర్కార్ బడి.. బంగారు భవిష్యత్తుకు పునాది

జన్నారం , జూన్ 08 , (నిజం చెపుతాం న్యూస్) విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాది ప్రభుత్వ పాఠశాలలని కలమడుగు పాఠశాల ప్రాధానోపాధ్యాయులు కట్ట రాజమౌళి అన్నారు. ఆదివారం ఆ గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని పిల్లల తల్లిదండ్రులను కలిసి పాఠశాలలో ఉన్న సౌకర్యాల గురించి వివరించారు. పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు , విద్యార్థులు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఉమ్మడి జిల్లాకు వరించిన మంత్రి పదవి

### - మంత్రి వివేక్ వెంకటస్వామి నీ కలసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ జడ్పీటీసీ

తలమడుగు జూన్ 08( నిజం చెపుతాం ప్రతినిధి ): కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కు మొట్ట మొదటి సారి రాష్ట్ర మంత్రి మండలి లో నూతన మంత్రి గా వివేక్ వెంకటస్వామి ప్రమాణ స్వీకారానికి హాజరు అయ్యి శుభాకాంక్షలు అందజేసిన మండల మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి వారు మాట్లాడుతూ ఆదిలాబాద్ జిల్లా మంచిని కోరి మంత్రి గా అవకాశం లభించడం చాలా ఆనందంగా ఉందని అన్ని వర్గాల వారి క్షేమం ప్రజల సంక్షేమం కోరే విధంగా ప్రజా పాలన సాగుతుంది అని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీ కృతజ్ఞతలు తెలిపారు వీరి తో పాటు జిల్లా డీసీసీబీ చైర్మన్ అడ్డి



భోజ రెడ్డి మంత్రి వివేక్ వెంకటస్వామి నీ కలసి శుభాకాంక్షలు తెలియజేశారు

# కులధ్రువీకరణ తప్పుడుపత్రం పొంది పదవులు అనుభవించి దబాయించడం ఏమిటి

ఇచ్చోడ జూన్ 08,(నిజం చెపుతాం న్యూస్ టుడే) మండల మాజీ ఉపాధ్యక్షులు చౌహాన్ దేవానంతో పాటు అతని కుటుంబ సభ్యులు తప్పుడు ధృవీకరణ పత్రాలు సమర్పించి 20 సంవత్సరాలు రాజకీయ పదవులు అనుభవించి వీరు బంజారా సంఘం పేరుతో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొంది పదవులు అనుభవించి బంజారా సంఘాలను విమర్శించడం ఏంటి అని ఇచ్చోడ మండల బంజారా సంఘం నాయకులు దుయ్యబట్టారు .ఆదివారం రోజు మండల కేంద్రంలోని బంజారా సేవా సంఘం నాయకులు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఇచ్చోడ మండల కేంద్రానికి చెందిన చౌహాన్ దేవానంద్ ఆయన కుటుంబ సభ్యులు లంబడి పేరుతో తప్పుడు ధ్రువీకరణ పత్రాలు పొంది రాజకీయ పదవులు అనుభవించారని అన్నారు. దీనిపైన జిల్లా కలెక్టర్ కు గతంలో ఎస్టీ కమిషన్ కు ఫిర్యాదు చేయగా ఎస్టి కమిషన్ తో పాటు జిల్లా కలెక్టర్ సమగ్ర విచారణ జరిపి చౌహాన్ దేవానంద్ తో పాటు వారి కుటుంబ సభ్యులు ఏడుగురు కూడా లంబాడ కులానికి చెందినవారు కాదని విచారణలు తెలిపి కుల దృవీకరణ పత్రాలను రద్దు చేయాలని, నేలలోపు లంబడా కులానికి చెందిన వారమని నిరూపించుకోవాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ తప్పుడు దృవీకరణ పొంది పదవులను అనుభవించి లంబాడ జాతినే దేవానంద్ విమర్శిస్తున్నారని అన్నారు. ఆయనకు తగిన విధంగా బుద్ధి చెప్తామని అన్నారు.1990లో బజారత్నూర్ మండలం నుంచి ఎస్టీగా తప్పుడు దృవీకరణ పత్రం పొంది 1993లో అతని తండ్రికి కూడా తప్పనిసరి కన్నా పత్రాన్ని కూడా ఉన్నారని అన్నారు. మీరు మహారాష్ట్రలోని బేల్దర్ కులస్తుల్ని, సంచార జాతికి చెందినవారు ఆ రోజుల్లో మహారాష్ట్ర నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ కు పనుల నిమిత్తం వచ్చి ఇక్కడ స్థానికంగా ఉన్న లంబాడి తండాల్లో పనులు చేస్తూ మా అమాయకత్వాన్ని ఆసరా



చేసుకుని అందరూ అధికారులను మచ్చుకగా వారి కుల తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సృష్టించి రాజకీయంగా 20 సంవత్సరాలు పదవులు అనుభవించారని అన్నారు. వారికి కూడా ధ్రువీకరణ పత్రాలను జిల్లా కలెక్టర్ రద్దుచేసి నెలలోపు నిరూపించుకోవాలని ఆదేశాలు జారీ చేసి అవి విస్మరించి నేడు లంబాడా కులస్తులకు పాటు జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు బేకరాత్తు చేసి ఈస్టరీపిన వ్యవహరిస్తున్నాడని అన్నారు. లంబాడ జాతిని విమర్శిస్తే తగిన బుద్ధి చెప్తామని, నిజమైన లంబడ కులానికి చెందిన వారైతే తమ పూర్వీకుల పుట్టు పూర్వత్రాలు, జాతి ఆచార సాంప్రదాయాలను నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ తాండ గ్రామ నాయక్ బలి రామ్ నాయక్, ఆల్ ఇండియా బంజారా సంఘం కార్యవర్గ సభ్యులు ఆడే మానాజీ, రాములు బోథ్ నియోజకవర్గ బంజారా సంఘం అధ్యక్షులు నరేందర్ నాయక్, ప్రధాన కార్యదర్శి జాదవ్ గుణవంతురావ్, ఉపాధ్యక్షులు చౌహాన్ సాయిరాం, రాథోడ్ బాను సింగ్, ఆల్ ఇండియా బంజారా సంఘం మండల అధ్యక్షుడు రాథోడ్ రమేష్ తదితరులున్నారు.

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యం గా పని చెయ్యాలి

తలమడుగు జూన్ 08( నిజం చెపుతాం ప్రతినిధి ): రాబోయే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం గా నాయకులు పార్టీ కార్యకర్తలు పని చెయ్యాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు పతంగి బ్రహ్మానంద్ పిలుపునిచ్చారు ఆదివారం ఝరి గ్రామం లో మండల బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షులు బ్రహ్మానంద్ మాట్లాడుతూ ప్రపంచలోనే అతి శక్తివంతమైన నాయకుడు ప్రధాని నరేంద్రమోదీ అన్నారు అభివృద్ధి చెందిన దేశాలన్నీ భారత్ వైపు చూస్తున్నాయన్నారు దేశంలో అవినీతి రహిత పాలన అందిస్తూ బీజేపీ ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు కేంద్ర ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరికీ వివరించాలని గ్రామ స్థాయి లో నాయకులు కార్యకర్తలు పార్టీ బలోపేతం దిశగా



పని చెయ్యాలని తెలిపారు ఈ కార్యక్రమం లో నాయకులు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు

# అన్నదాత సుఖీభవ అని దీవిస్తున్న పేదలు, అభాగ్యులు

### - మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ,జూన్ 08 (నిజం చెబుతాం)మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో 1507 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో ఆదివారం రోజున లక్ష్మీ గణపతి కాంప్లెక్స్, రాజన్న భీమేశ్వర ఆలయం వద్ద పేదలకు, అన్నార్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని నేటి అన్నదాతలుగా జువ్వాడి వెంకటేశ్వరరావు స్నేహలత దంపతులు, ప్రతాప సంపత్ స్వప్న దంపతులు, నగుబోతు రవీందర్ జ్యోతి దంపతులు, గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు, దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు, రామడుగు శ్రీలత, కొడుకులు కోడళ్లు: ప్రజ్ఞ శరత్ చంద్ర దంపతులు, శిరీష సాయిచంద్ర దంపతులు, శర్వాణి రవిచంద్ర దంపతులు, హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష, సాయికృష్ణ ఉన్నారని పేదలకు అన్నదాన కార్యక్రమానికి సహకారం అందించాలను కునే దాతలు ట్రస్టు సభ్యులను సంప్రదించా లని ట్రస్టు నిర్వాహకులు




మధు మహేష్ కోరారు.అన్నదాన కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్, నాగుల చంద్రశేఖర్, పొలాస రాజేందర్, పసుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# బడిబాటలో అనుపురం పాఠశాల ఉపాధ్యాయులు

వేములవాడ,జూన్ 08 (నిజం చెపుతాం)బడిబాటలో భాగంగా అనుపురం పాఠశాలలోని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామంలోని వీధి వీధి తిరుగుతూ బడి ఈడు పిల్లలను 5వ తరగతి పూర్తి చేసిన పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని ప్రభుత్వ పాఠశాలలో అనేక మౌలిక సదుపాయాలు ఉన్నాయని ప్రతి సబ్జెక్టుకు టీచర్ ఉన్నారని పీఈటి ఉన్నాడని కంప్యూటర్స్ ఉన్నాయని టీవీల ద్వారా బోధన జరుగుతుందని ప్రభుత్వ పాఠశాల విద్యార్థిని విద్యార్థులను చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి. విఠల్, బి , రమేష్, మానువాడ శంకర్, ఎస్ రమేష్, ఎం లక్ష్మీనారాయణ ఉ



పాధ్యాయుని ఉపాధ్యాయులు గ్రామస్తులు విద్యార్థులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో నేరవేరుతున్న నిరుపేదల స్వంత ఇంటి కల

### - ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్

వేములవాడ,జూన్ 08 (నిజం చెపుతాం)వేములవాడ పట్టణంలో ఇందిరమ్మ ఇల్లు మంజూరు అయిన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు నిర్మాణ భూమి పూజ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొని భూమి పూజ



నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సాగరం వెంకటస్వామి నాయకులు కూరగాయల కొమురయ్య, గూడూరి మధు, సూగురి నాగభూషణం దాడి మల్లేశం, తోటరాజు తాటికొండ పవన్, కొండా శేఖర్, అంబాటి చందు, తోటలహరి, బాబున్, బొద్దుల మహేష్, తదితరులు ఉన్నారు.

# నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆధ్వార్యంలో హెల్త్ క్యాంప్

ఎల్లారెడ్డిపేట, జూన్8, (నిజం చెపుతాం) ఆదివారం రోజున నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూమెంట్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్, అపోలో డయాగ్నొస్టిక్ సిరిసిల్ల వారి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామంలో గవర్నమెంట్ స్కూల్ ఆవరణలో ఫ్రీగా మెడికల్ హెల్త్ చెకప్ అనగా షుగర్ లేదా కొలెస్ట్రాల్ ఉచితంగా చెక్ అప్ నిర్వహించడం జరిగింది. ఈ సంధర్భంగా ఇట్టి అవకాశాన్ని రాచర్ల గొల్లపల్లి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకున్నందుకూ హ్యూమన్ రైట్స్ జిల్లా అధ్యక్షుడు మొహమ్మద్ హమీద్ ధన్యవాదాలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో భాగంగా, నేషనల్ హ్యూమన్ రైట్స్ ఆండ్ జస్టిస్ మూమెంట్ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి పోతుల గాంధీ బాబు, మీడియా ప్రెసిడెంట్ రమేష్, జాయింట్ సెక్రటరీ సత్యనారాయణ, అపోలో డయాగ్నొస్టిక్ సభ్యుడు రాజు ప్రజలు పాల్గొన్నారు.





## వేములవాడ రాజన్న ఆలయ సూపరింటెండెంట్ మూర్తి మృతి..



వేములవాడ,జూన్ 08,(నిజం చెపుతాం)వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో సూపరింటెండెంట్ గా బాధ్యతలు నిర్వహిస్తున్న మూర్తి అనారోగ్యంతో బాధపడుతూ నిన్న శనివారం రోజున కన్నుమూశారు. కొన్ని రోజులుగా తీవ్ర అస్వస్తతకు గురైన ఆయన చికిత్స పొందుతూ తుది శ్వాస విడిచినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన మరణ వార్త ఆలయ వర్గాల్లో విషాదం నింపింది. ఆలయ ఈవో, ఉద్యోగులు, భక్తులు, స్థానిక ప్రజలు ఆయన మృతి పట్ల సంతాపం తెలియజేశారు. విశ్వసనీయత, సమయపాలనతో తన సేవల ద్వార మూర్తి అందరిలో మంచి పేరు, గుర్తింపు సంపాదించారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని పరువులు ప్రార్థిస్తున్నారు.

## అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో..ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు



రామగుండం జూన్ 8, (నిజం న్యూస్) పాలకుర్తి మండలంలోని, ఈసాలతకళ్లపల్లి గ్రామంలో ఘనంగా నిర్వహించిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో..ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్,వారి సతీమణి,మక్కన్ సింగ్ సేవా సమితి చైర్మన్ శ్రీమతి మనాలి ఠాకూర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ అంబేద్కర్ విగ్రహాన్ని వారు ఆలయ ప్రాంగణంలో ప్రతిష్టించి,పూలమాలలు వేసి, నివాళులు అర్పించారు.కార్యక్రమంలో..పాల్గొన్న శాసనసభ్యులు మాట్లాడుతూ...డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా దేశానికి అందించిన సేవలు అపూర్వమైనవి.సామాజిక సమానత్వానికి అడ్డుకట్ట వేసిన వ్యవస్థలపై ఆయన పోరాటం ప్రతి భారతీయుడికి ప్రేరణగా నిలుస్తుంది.ఆయన ఆశయాలను నేటి తరం నెరవేర్చే దిశగా ముందుకు సాగాలి,అని పేర్కొన్నారు.అలాగే శ్రీమతి మనాలి ఠాకూర్ మాట్లాడుతూ...అంబేద్కర్ విలువలు, చరిత్ర గురించి గ్రామీణ స్థాయిలో పిల్లలకి, యువతకి తెలియజేయడం మన బాధ్యత.ఈ విగ్రహం కొత్త తరం యువతకి మార్గదర్శిగా నిలవాలి,అని తెలిపారు.ఈ కార్యక్రమానికి, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై,తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేశారు.అంబేద్కర్ యువజన సంఘం,గ్రామ పెద్దలు,మహిళా సంఘాల సభ్యులు,స్థానిక ప్రజాప్రతినిధులు పెద్దఎత్తున పాల్గొన్నారు.ఈసాల,తకళ్లపల్లి గ్రామ అభివృద్ధికి అవసరమైన అన్ని సహాయ సహకారాలను అందిస్తామని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ హామీ ఇచ్చారు.కార్యక్రమం అనంతరం గ్రామ ప్రజలతో వారిద్దరూ భేటీ అయి,వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు

## ఆస్ఐటిఐలో అప్రెంటీస్ మేళా - ఐటిఐ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి

### - ప్రిన్సిపల్ జగన్మోహన్ రెడ్డి



ఏటూరునాగారం, జూన్ 5(నిజం చెపుతాం) :మండల కేంద్రంలోని ఆర్ఎఐటిఐ కళాశాలలో ఈ నెల 9న పీఎం అప్రెంటిస్ మేళా నిర్వహించను న్నట్లు ప్రిన్సిపల్ జగన్మోహన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ అప్రెంటిస్ మేళాకు హైదరాబాదు నుంచి వివిధ కంపెనీల ప్రతినిధులు హాజరవుతున్నట్లు తెలిపారు. ఐటిఐ పూర్తి చేసిన విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్,రెండు జతల జిరాక్స్ సెట్లను వెంట తీసుకుని రావాలన్నారు. అప్రెంటిస్ మేళాను అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపల్ కోరారు.

## మోడీ నాయకత్వన 11 సంవత్సరాల అద్భుతమైన పరిపాలన




గార్ల, జూన్ 8, నిజం న్యూస్: - గార్ల మండల కేంద్ర ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాల అద్భుతమైన పరిపాలన విజయాలపై, పరిచయ కార్యక్రమం మరియు బూత్ స్థాయి నుండి పార్టీని బలోపేతం చేయడానికి సంబంధించిన బిజెపి మండల కార్యశాల బిజెపి మండ అధ్యక్షులు నక్క శివకృష్ణ ఆధ్వర్యంలో జూన్ 8న నిర్వహించడం జరిగింది. ముఖ్య అతిథిగా, గుగులోత్ రామచంద్రనాయక్ తెలంగాణ రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి విమల్ కుమార్ జైన్, జిల్లా బిజెపి నాయకులు నీలం నాగేందర్ బాబు, పాల్గొనడం జరిగింది.ఆపరేషన్ సిందూర్ విజయంతో దేశ దౌత్య సామర్థ్యం మరోసారి నిరూపిత మైందని, మోదీ నాయకత్వం దేశ ప్రతిష్ఠను అంతర్జాతీయంగా పెంచిందని రామచంద్రన్ నాయక్ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ఇచ్చిన హామీలు మోసపూరితమని 420 లాగా అయిపోయాయని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల పేరు మీద అంతా మాయ, మోసం జరుగుతుందని జిల్లా బిజెపి యూత్ నాయకులు నాగేందర్ తెలిపారు. మోడీ అత్యద్భుత పరిపాలన కాంగ్రెస్ మోసపూరిత పాలన గురించి ప్రజలకు తెలియబరుస్తూ స్థానిక ఎన్నికల్లో బిజెపి అత్యధిక మెజార్టీతో సత్తా చాటాలని బిజెపి గార్ల మండలం ఫౌండర్ విమల్ కుమార్ జైన్ అన్నారు. రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు జూన్ నెలలో ఇచ్చినవంటి కార్యక్రమాలు విజయవంతంగా అన్ని గ్రామాలలో అమలు జరిగేలా కృషి చేయాలని, పార్టీ నాయకులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో, జిల్లా నాయకులు. నీలం నాగేంద్రబాబు. దేవా, జక్క సత్యనారాయణ. గోన దేవేందర్. వీరస్వామి. రాంబాబు. జస్వంత్ ఠాగూర్. వెంగలీ బుచ్చిబాబు. సాయి కృష్ణ, సుభాష్ చంద్ర, గణేష్ నాయక్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఎట్టకేలకు గార్ల మండలం నీటి సమృద్ధి కొరకు అధికారులచే సర్వే పరిశీలన



గార్ల, జూన్ 8, నిజం న్యూస్:-ఎట్టకేలకు గార్ల మండలంలోని మున్నేరు, ఆకేరు, గార్ల మండలంలోని ముఖ్యమైన చెరువుల నీటి సమృద్ధి సస్యశ్యామల కొరకు,తెలంగాణ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య కృషి మేరకు ఏజెన్సీ ఏరియాలోని నీళ్లను ఇతర ప్రాంతాలకు సీతారామ ప్రాజెక్టు మున్నేరు ప్రాజెక్టు పేరున తీసుకొని వెళు ుండగా ఈ సందర్భంగా,ఏజెన్సీ మండలంగా ఉన్న గార్ల మండలం లోని చెరువులు కుంటలు తూములు కాలువలు సాగు నీటి ద్వారా ఉపయోగకరంగా నిర్మాణం చేయాలని, కాంగ్రెస్ పార్టీ ఇతర పార్టీల విజ్ఞప్తి ఆందోళన మేరకు అనేకసార్లు మంత్రిని కలవడం, తదుపరి మంత్రి ఆదేశానుసారం,ఇరిగేషన్ అధికారులు జూన్ 8న మున్నేరు, ఆకేరు, పుల్లూరు, పోచారం, గార్ల, ముల్కనూర్ కట్టు కాలువ, మరియు చెరువులు కాలువలు కుంటలు సర్వే చేయడం పరిశీలన చేయడం సూచనలు, సలహాలు, రైతాంగం, ప్రజా ప్రతినిధుల ద్వారా తీసుకొవడం జరిగిందని, గార్ల మండల కాంగ్రెస్ నాయకులు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే కోరం కనకయ్య దాదాపు గార్ల మండలం మొత్తాన్ని సాగునీటి ద్వారా సస్యశ్యామలం చేయాలని, సంబంధిత అధికారులకు ఆదేశిస్తూ వారి వెంట కాలినడకన చెరువుల పరిశీలన నిమిత్తం స్థానిక కాంగ్రెస్ నాయకుల కార్యకర్తలతో వెళ్లారు. పుల్లూరు గ్రామం నందు కాంగ్రెస్ మండల సీనియర్ నాయకులు సంబంధిత కాలువలు చెరువులు కూడా పరిశీలన చేశారు.ఏదేమైనాప్పటికీ అనేక సంవత్సరాలుగా సాగునీటికి నోచుకునే గాళ్ళ మండలాన్ని చేయాలని రైతులు ప్రజలు అన్ని వర్గాల వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

## సిపిఐఎంఎల్ న్యూడెమోక్రసీ నుండి, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ లో చేరిక...







రామగుండం జూన్ 8,( నిజం న్యూస్)బలమైన కార్మిక ఉద్యమ నిర్మాణానికి పనిచేయాలని పిలుపు సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య.తేదీ:07 జూన్ 2025 నాడు,గోదావరిఖనిలో టి యు సి ఐముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది.ఈ సమావేశం అనంతరం,సిపిఐ ఎ%శీ% ఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ సభ్యులు ఈసంపల్లి రాజేందర్,పుల్లూరి నాగభూషణం,బుషిపాక దేవయ్య, డివిజన్ కమిటీ సభ్యులు చిలక రాజు లు, సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాప్రందా లో చేయడం జరిగింది. ఈ సందర్భంగా..వీరిని ఆహ్వానిస్తూ,పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించిన అనంతరం సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా రాష్ట్ర నాయకులు నంది రామయ్య మాట్లాడుతూ...ఈ దేశంలో ప్రజాపోరాటాలు మరింత బలంగా నిర్మించాల్సిన అవసరం ఉన్నది.ప్రజా పోరాటాలు వెల్లువలా వచ్చి ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్మించాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది.వీరి చేరిక కోల్బెల్ట్ ప్రాంతంలో బలమైన కార్మిక ఉద్యమానికి ఎంతగానో దోహదపడుతుందని, తెలియజేశారు.ప్రజా పోరాటాలను కార్మిక పోరాటాలను నిర్మించాలనే ఉద్దేశంతో దేశవ్యాప్త నిర్మాణం కోసం సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్,టి యు సి ఐ కృషి చేస్తున్నది. దేశవ్యాప్తంగా..ఉన్న కార్మిక రంగాన్ని ఐక్యం చేసి బలమైన కార్మిక ఉద్యమాన్ని నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో..సిపిఐ ఎం ఎల్ మాస్ లైన్ ప్రజాపంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్,సహాయ కార్యదర్శి గుజ్జుల సత్యనారాయణ రెడ్డి, టి యు సి ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తోకల రమేష్,గుమ్మడి వెంకన్న,గొల్లపల్లి చంద్రయ్య,గూడూరి వైకుంఠం,మార్త రాములు,తూళ్ల శంకర్, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మీ, పెండ్యాల ఓదెలు, కలవల రాయమల్లు,తదితరులు పాల్గొన్నారు.

## కందుల సంధ్యారాణి ఆధ్వర్యంలో..అమ్మా నాన్నకు ప్రేమతో కార్యక్రమం






రామగుండం ఆర్ సి జూన్ 8,(నిజం న్యూస్) బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణిగోదావరిఖని మార్కండేయ కాలనీలోని,బృందావన్ గార్డెన్ లో ఈ నెల 9న, అమ్మా నాన్నకు ప్రేమతో కార్యక్రమం.. నిర్వహిస్తున్నట్లు బిజెపి రామగుండం నియోజకవర్గ ఇన్చార్జ్ కందుల సంధ్యారాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో.. నియోజకవర్గంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులను వారి తల్లిదండ్రులను స్కూల్ కరస్పాండెంట్ లను ఘనంగా సన్మానించడం జరుగుతుందని,ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని,విద్యార్థులు అందరూ..వారి తల్లిదండ్రులను తీసుకొని హాజరు కావలసిందిగా.. కందుల సంధ్యారాణి తెలిపారు.

## తెలంగాణ ఉద్యమకారుడికి అసలైన గౌరవం..





రామగుండం జూన్ 8, (నిజం న్యూస్) ఖని:కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో.. సంబరాలు నిర్వహించారు.చెన్నూర్ ఎమ్మెల్యే డాక్టర్ వివేక్ వెంకటస్వామికి,మంత్రి పదవి రావడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ.. గోదావరిఖని గాంధీ చౌరస్తాలో..కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు జరిపారు. పార్టీ లీడర్ కామ విజయ్ ఆధ్వర్యంలో.. బాణాసంచా కాల్చి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ సీనియర్ లీడర్ పి.మల్లికార్జున్ మాట్లాడుతూ... బడుగు బలహీన వర్గాల కోసం పని చేసిన కాకా కుటుంబం నుండి,వివేక్ వెంకట స్వామికి,మంత్రి పదవి రావడం చాలా సంతోషంగా ఉందని, ఆనందం వ్యక్తం చేశారు.వివేక్ వెంకటస్వామి సేవలను గుర్తించి మంత్రి పదవి ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.తెలంగాణ ఉద్యమకారుడికి అసలైన గౌరవం దక్కిందని,గత కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎంపీగా ఉన్న సమయంలో.. తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించి,రాష్ట్ర సాధన కోసం తన పదవిని త్యాగం చేసిన గొప్ప నాయకులు వివేక్ అని కొనియాడారు. పార్లమెంట్లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర బిల్లు ప్రవేశపెట్టేవరకు అలుపెరగని పోరాటం చేశారని గుర్తు చేశారు. రామగుండంలో.. మూతపడ్డ ఎరువుల ఫ్యాక్టరీని,రూ.10 వేల కోట్లు మాఫీ చేయించి రీ ఓపెన్ చేయించారని, రామగుండం రైల్వే స్టేషన్కు వెళ్ళే దారిలో ఫ్లైఓవర్ నిర్మింపచేశారన్నారు.విశాక చారిటబుల్ ట్రస్ట్ ద్వారా,ఎన్నో స్కూళ్ళకు బెంచీలను అందించారని,అనేక గ్రామాల్లో తాగునీటి ఇబ్బంది రాకుండా ఉండేందుకు బోర్వెల్స్ ఏర్పాటు చేయించి సేవా కార్యక్రమాలు చేపట్టారన్నారు.అలాంటి వివేక్ వెంకట స్వామికి నేడు మంత్రి పదవి రావడం పట్ల పారిశ్రామిక ప్రాంత ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో లీడర్లు కోరం నరేందర్ రెడ్డి, మహేష్,రాజేందర్, మాదాసు విజయ్, సర్దార్,కృష్ణ,కిషోర్,రౌతు శ్రీకాంత్,రాజు, కుమార్,విజయ్, దినేష్,రాము,నగేష్, కళ్యాణ్,సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## అఖిల భారతీయ గ్రహక్ పంచాయత్ సమావేశం

### - ముఖ్యఅతిథిగా రిటైర్డ్ హైకోర్టు చీఫ్ జస్టిస్. ఎం ఎస్ కే జైస్వాల్



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 08 (నిజం చెపుతాం)హైదరాబాద్ బర్కత్పుర కేశవ నిలయంలో అఖిల భారతీయ గ్రహక్ పంచాయతీ స్టేట్ కన్స్యూమర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఆదివారం రోజు సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్కే జైస్వాల్ మాట్లాడుతూ అఖిలభారత గ్రహక్ పంచాయతీ వినియోగదారుల సంఘం ఒక సామాజిక ఉద్యమంగా వినియోగదారుల్లో చైతన్యం తీసుకువచ్చి వారి రక్షణ కోసం 1974 నుండి నిర్విరామంగా కృషి చేస్తున్నది. వినియోగదారుల సంరక్షణ చట్టం 1986లో అమలులోకి అనుక్షణం అప్రమత్తంగా ఉండే వినియోగదారుడికి దేశాన్ని ఉన్నత శిఖరాలకు చేర్చే సామర్థ్యం ఉందని అఖిల భారతీయ గ్రహక్ పంచాయతీ విశ్వసిస్తోంది మనిషి పుట్టుక నుండి చనిపోయే వరకు ఆర్థికపరమైన లావాదేవీల వ్యవహారంలో ఏదో ఒక విధంగా భాగస్వామి అవుతాడు ఢిల్లీలో ఇప్పటికే అఖిల భారతీయ గ్రహత్ పంచాయతీ గుర్తింపు పొందిన రిజిస్టర్డ్ సంస్థగా కార్యకలాపాలు కొనసాగిస్తున్నది దేశవ్యాప్తంగా గ్రామ గ్రామాన తమ సేవల్ని అందిస్తుంది దేశంలో పౌరులు లేదా సంస్థ ఇందులో సభ్యత్వం తీసుకొని కార్యకర్తగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా రిటైర్డ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రస్తుత పిడి ఆక్ట్ కౌన్సిల్ మెంబర్ ఎం ఎస్ కే జైశ్వాల్,అఖిల భారతీయ గ్రహక్ పంచాయత్ కేంద్ర కమిటీ సభ్యులు అశోక్ త్రివేది, దక్షిణ మధ్య ప్రాంతాధికారి నడిగి దత్తాత్రేయ,తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బండి నరేష్,డి.గోపాల్ నారాయణ కన్స్యూమర్ కమిషన్ మీడియేటర్, శంకర్ లాల్ చౌరస్య క్యాట్కో ప్రెసిడెంట్, మామిడి భీమ్ రెడ్డి సిసిఐ ప్రెసిడెంట్, కాసు విశ్వేంధర్ రాజు క్యాట్కో స్టేట్ కార్యదర్శి, వనపర్తి జిల్లా కన్స్యూమర్ ప్రెసిడెంట్ బంకల రవీందర్, కన్స్యూమర్ యాక్టివిస్ట్ దయాకర్ పాల్గొన్నారు.

# బిజెపి పట్టణ కమిటీ ఎన్నిక..

**- జిల్లా అధ్యక్షులు డి. నారాయణ**



ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 08 (నిజం చెపుతాం)భారతీయ జనతా పార్టీ వనపర్తి పట్టణ కమిటీని పట్టణ అధ్యక్షులు రాజశేఖర్ గౌడ్ ఆధ్వర్యంలో పట్టణ ఇన్చార్జి బి.శ్రీశైలం, జిల్లా అధ్యక్షులు డి.నారాయణ సమక్షంలో ప్రకటించడం జరిగింది.పట్టణ కమిటీఉపాధ్యక్షులు ఉందేకోటి అంజి జి.ఉపేందర్ యాదవ్ కాటమోని రాణి గౌడ్,అశ్విని గోవింద్ పట్టణ ప్రధాన కార్యదర్శులుగా దంతోజు నవీన్ చారి నల్లవోతుల అరవింద్,కార్యదర్శులుగా కడమంచి శివ అశ్విని పవన్ మందడి మనిషా కే.రేణుక పట్టణ కోశాధికారిగా కూన శ్రీకాంత్ సోషల్ మీడియా కన్వీనర్ గా వంశీ యాదవ్ మరియు పట్టణ కార్యవర్గ సభ్యులుగా వసంత్ కుమార్ రెడ్డి కిషోర్ కుమార్ ఉందే కోటి వెంకటేష్ శ్రీకాంత్ లతో కలిపి 46 మందితో వనపర్తి పట్టణ కార్యవర్గాన్ని పూర్తి చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ నూతనంగా నియామకమైన వనపర్తి పట్టణ కమిటీ పదాధికారులు మరియు కార్యవర్గం మున్సిపాలిటీలో పార్టీ విస్తరణకు అహర్నిశలు క్షమించి రాబోయే మున్సిపల్ ఎన్నికలలో మున్సిపాలిటీపై బీజేపీ జెండా ఎగరవేసే విధంగా కార్యాచరణ రూపొందించుకొని స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.సమావేశంలో బిజెపి రాష్ట్ర ఎన్నికల రిటర్నింగ్ అధికారి చదువు రాజేందర్ రెడ్డి జిల్లా అధ్యక్షులు డి నారాయణ ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి వనపర్తి పట్టణ ఇన్చార్జి బి శ్రీశైలం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అయ్యగారి ప్రభాకర్ రెడ్డి జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ ఆర్ లోకనాథ్ రెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి మహిళా మోర్చా రాష్ట్ర సహకోశాధికారి జ్యోతి రమణ జిల్లా ఉపాధ్యక్షులు కుమారస్వామి వెంకటేశ్వర్ రెడ్డి సీతారాములు మాజీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ విద్యార్థులకు సత్కారం





కాకినాడ, జూన్ 8 (నిజం ప్రతినిధి):రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్ వై డి రామారావు మాట్లాడుతూ విద్యతోపాటు నైతిక విలువలను బోధించడం ద్వారా పిల్లలు ఉన్నత పౌరులుగా ఎదుగుతారని అన్నారు. నేడు విద్యార్థులు అన్ని రంగాలలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ దూసుకెల్లడం అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఘనంగా సత్కరించి నగదు బహుమతులు అందజేశారు. రాష్ట్ర రెడ్ క్రాస్ సంస్థ చైర్మన్గా ఎన్నికైన సందర్భంగా వైడి రామారావును అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ అడ్డాల సత్యనారాయణ ,ప్రసాద్ నాయుడు, త్రివిధ దళాల సంఘ వ్యవస్థాపకులు, ఉపాధ్యక్షులు సూర్యదేవర రామారావు, కాలా శ్రీను, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు ,నిమ్మకాయల వెంకటేశ్వరరావు, ఓం నమశ్శివాయ, విజయలక్ష్మి, సుబ్రహ్మణ్యం, రాజా తదితరులు పాల్గొన్నారు.

# బిల్డింగ్ నిర్మాణ వసూల సెస్ దోపిడీ ఆపండి...



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు),జూన్ 8:- ది కాకినాడ జిల్లా భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం నెలవారి సమావేశం ఆదివారం కాకినాడలోని వీర్ కమల్ థియేటర్ వద్ద టీ అన్నవరం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కన్స్ట్రక్షన్ లో బిల్డింగ్స్, అపార్ట్మెంట్స్, రోడ్స్ తదితర నిర్మాణాల్లో 1శాతం సెస్ వసూలు చేస్తున్న నిధులను ప్రభుత్వం దోచుకోవడం ఆపాలని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల సెస్ నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగిస్తూ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కొరకు నిధులను వాడుకుని, భవన నిర్మాణ కార్మికులు అన్యాయం చేసిందన్నారు. ఈ ప్రభుత్వ సంక్షేమ బోర్డు నిధులు దోచుకున్న సంక్షేమ పథకాల అమలు చేయకున్నా గత ప్రభుత్వానికి పట్టిన గత ఈ ప్రభుత్వానికి పడుతుందన్నారు. ఇంజనీర్స్, బిల్డర్స్, నిర్మాణాలు చేపడుతున్న వారందరూ ప్రభుత్వానికి సెస్ రూపంలో చెల్లిస్తున్న నిధులు కార్మికుల కొరకు చెల్లించినవని ఆ నిధులు భవన నిర్మాణ కార్మికుల ఖర్చు చేయాలని తోకల డిమాండ్ చేశారు. యోగాంధ్రా పేరుతో ప్రజలకు అంతరాయం కలిగించే విధంగా మెయిన్ రోడ్లను మూయించడం సరికాదని, ప్రభుత్వ నిధులతో కాకుండా ఆయా ట్రస్టులు, స్వచ్ఛంద సంస్థలు ద్వారా నిధులు ఖర్చు చేయాలని ప్రసాద్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎం దుర్గాప్రసాద్, టి శ్రీనివాస్, శేఖర్, జి సత్యనారాయణ, కుమార్, చిన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రతి జర్నలిస్టుకు బీమా చేయిస్తా...





**- జర్నలిస్టులందరూ నాకు ఆత్మీయులే**
**- నిజాలను నిర్భయంగా రాయడమే నిజమైన జర్నలిజం వృత్తి.**
**- వాస్తవాలను తెలుసుకొని నిర్భయంగా రాస్తేనే సమాజానికి మేలు.**
**- గ్రామస్థాయి నుంచి వచ్చిన నాకు జర్నలిస్టుల సమస్యలు తెలుసు**
**- అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలాలు ఇందిరమ్మ ఇండ్లు వర్తింప చేస్తాం**
**- త్వరలోనే జిల్లా కేంద్రంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం నిధులు మంజూరుపై హామీ**
**- జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనం లో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి**
**- వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘా రెడ్డి**

ఉమ్మడి మహబూబ్ నగర్ బ్యూరో జూన్ 08 (నిజం చెపుతాం)ఆదివారం వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచ లక్ష్మయ్య ఫంక్షన్ హాల్లో నిర్వహించిన వనపర్తి నియోజకవర్గం స్థాయి జర్నలిస్టుల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ప్రజలు తనకు ఇచ్చిన అవకాశాన్ని ఒక సామాన్య వ్యక్తి గా ప్రజలతో మమేకమై నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు.నియంత్రుత్వ పోకడాతో కాకుండా స్నేహపూర్వకంగా ఎవరి ఆత్మగౌరవం దెబ్బతీయకుండా స్వేచ్ఛ వాతావరణం లోపరిపాలననందిస్తానన్నారు.ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధులగా ఉన్న జర్నలిస్టుల నిజాలను,సమస్యలను నిర్భయంగా వ్రాయాలని సూచించారు.గత ప్రభుత్వ హయాంలో సామాన్యప్రజలకునిత్యావసరాలనుసమాకుర్చడంల,రైతులకు,వ్యాపారస్తులకు మౌలిక వసతులు,సాగు నీరు,విద్యుత్ సౌకర్యాలు కల్పించడం విఫలమైదన్నారు.నిర్లక్ష్యానికి,నిస్పృహ కు లోనైనా ప్రతి రంగాలను కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధికి తార్కణం నిలిచేలా చేసి చూపిస్తాన్నారు.చాలా ఏండ్లుగా అసంపూర్తిగా మిగిలిపోయినావనపర్తి జిల్లా మండలాల ప్రెస్ క్లబ్ స్థలం,భవన నిర్మాణం,అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కేటాయింపు రాజీవ్ యువశక్తి పథకం వర్తింపు ప్రక్రియ పూర్తి చేసేందుకు తాను బాధ్యత తీసుకుంటాని జర్నలిస్టులకు భరోసా కల్పించారు.జర్నలిస్టుల కుటుంబాలకు విద్యా,వైద్యం రంగాలలో రాయితీలను కల్పించేలా,నియోజకవర్గం లోని ప్రతి జర్నలిస్టుకు భీమా సౌకర్యం తాను చేయిస్తానన్నారు.జర్నలిస్టులకు భవిష్యత్తు లో ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయం చేసేందుకు ఏళ్ల వేళల అందుబాటులో ఉంటానని భరోసా కల్పించారు.జర్నలిస్టులు ఎమ్మెల్యే దృష్టి కి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటానన్నారు.వనపర్తి నియోజకవర్గంలోని అన్ని మండలాల జర్నలిస్టులు పాల్గొన్నారు.

# వ్యాపారులకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది

**- ఘనంగా గోదావరి ఛాంబర్ ప్రమాణ స్వీకారం**



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 8: -వ్యాపారులను ఇటువంటి ఇబ్బందులు పాలు లేకుండా వారి శ్రేయస్సు కోసం రాష్ట్రంలో ఉన్న టీడీపీ, బీజేపీ, జనసేన పార్టీల ఆధ్వర్యంలోని కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వర రావు (కొండబాబు) అన్నారు. ఆదివారం కాకినాడలోని ఎన్ఎఫ్ఎల్ రోడ్లో ఉన్న ది గోదావరి చాంబర్ ఆఫ్ కామర్స్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా గ్రంధి నారాయణరావు (బాబ్జి) ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో ఎమ్మెల్యే వనమాడి ప్రసంగించారు. గత ప్రభుత్వ హయాంలో వ్యాపారులను ఎన్నో ఇబ్బందులు గురి చేసేవారన్నారు. కానీ ఇప్పుడు సంక్షేమ ప్రభుత్వం అధికారం రావడంతో అటువంటి ఇబ్బందులు ఏమీ ఉండవని కొండబాబు చెప్పారు. చాంబర్ కామర్స్ భవనం నిర్మాణం చివరి దశలో ఉందని దాన్ని పూర్తి చేసేందుకు సహకరిస్తానని వనమాడి చెప్పారు. ఇంకా ఎమ్మెల్సీలు పేరాబత్తుల రాజశేఖరం, కర్రి పద్మశ్రీలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఉపాధి, సంక్షేమాలకు ప్రభుత్వం విశేష కృషి చేస్తుందని చెప్పారు. ప్రభుత్వం నూతనంగా ఎంఎస్ఎంఇ సంస్థలను ప్రారంభిస్తుందని దానిపై కార్యశాల నిర్వహించి వాటిని సద్విని పంచుకోవాలని సూచించారు. ప్రమాణ స్వీకారం చేసిన అధ్యక్షుడు బాబ్జి మాట్లాడుతూ అందరి సహకారంతో తనకిచ్చిన బాధ్యతలు పూర్తిగా నెరవేరుస్తానని చెప్పారు. ఈ భవన పూర్తి చేసేందుకు అందరు సహకారం తీసుకుంటానని బాబ్జి చెప్పారు. కార్యదర్శిగా పసుమర్తి కాశీ విశ్వేశ్వర రావు, కోశాధికారి గుర్రం సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా దేగల రమేష్ల పాటుగా పలువురితో నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ కార్యక్రమంలో పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మన్ తోట సుధీర్, మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చుశేఖర్, బాదం బాలకృష్ణ, కర్రి నారాయణరావుతో పాటుగా కిరాణా మర్చంట్ హోల్ సేల్ అసోసియేషన్, కిరాణా మర్చంట్స్ రిటైల్ అసోసియేషన్, టెంట్ హౌస్ అసోసియేషన్, హోటల్ అసోసియేషన్ నాయకులకు ప్రత్యేక సన్మానాలు చేశారు.

# కార్యకర్త గృహ ప్రవేశానికి హాజరైన నిరంజన్ రెడ్డి



శ్రీరంగాపూర్ మండల్ రిపోర్టర్ జూన్ 08(నిజం చెపుతాం) శ్రీరంగాపూర్ మండలానికి చెందిన బీ అర్ యస్ పార్టీ కార్యకర్త గాజుల శివ నూతన గృహ ప్రవేశ ఆహ్వానం మేరకు వారి నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.మాజీ మంత్రి వెంట సింగల్ విండో అధ్యక్షులు జగన్నాథ నాయుడు,మండల పార్టీ అధ్యక్షులు వెంకటస్వామి, నాయకులు నవీన్ రెడ్డి మాజీ రైతు సమితి అధ్యక్షులు గౌడ నాయక్, మాజీ మార్కెట్ డైరెక్టర్ జలీల్, పెంటయ్య ,తదితరులు పాల్గొన్నారు.


# అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం జరిగే వరకు పోరాటం..



కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో( రామరాజు)జూన్ 8: -అగ్రిగోల్డ్ బాధితులకు చివరి పరిహారం అందేవరకు పోరాటం కొనసాగిస్తామని అగ్రిగోల్డ్ కస్టమర్స్ %డ% ఏజెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తిరుపతి రావు ప్రకటించారు. ఆదివారం స్థానిక గాంధీభవన్లో అసోసియేషన్ ఆధ్వర్యంలో అగ్రిగోల్డ్ బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా జనరల్ బాడీ సమావేశం కె శ్రీనువాస్ రావు అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన తిరుపతిరావు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే డబ్బులు చెల్లించాలని, చనిపోయిన వారి కుటుంబానికి 10 లక్షలు ఎక్స్గ్రేషియా ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం మాట తప్పారని, వెంటనే అగ్రిగోల్డ్ బాధితులకు రావాల్సిన మొత్తం డబ్బును వారి ఖాతాలోకి జమ చేయాలని డిమాండ్ చేశారు. అగ్రిగోల్డ్ సమస్య ఏర్పడి 11 ఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు పరిహారం ఇవ్వలేదని ఆయన అన్నారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు తాటిపాక మధు మాట్లాడుతూ అగ్రిగోల్డ్ బాధితులకు ఇప్పటివరకు పరిహారం అందిందంటే అది సంస్థ చేసిన పోరాట ఫలితంగా జరిగిందన్నారు. అగ్రిగోల్డ్ బాధితులకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే న్యాయం చేయాలన్నారు. ఇంకా ఈ సమావేశంలో సిపిఐ కాకినాడ జిల్లా కార్యదర్శి కె బోడకొండ, సామాజిక హక్కుల వేదిక నాయకులు సగర సంఘం జిల్లా అధ్యక్షులు నక్క కిషోర్, అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బొమ్మేటి రాంబాబు, గౌరవాధ్యక్షులు వైకె రాజు, ఆర్గనైజింగ్ జిల్లా కార్యదర్శి కర్రి చంద్రశేఖర్ నాయకులు కె భోగరాజు, పి ఏసురాజు, వెంకన్న, అర్జునరావు, జిలానీ, వరలక్ష్మి తదితరులు ప్రసంగించ జిల్లా వ్యాప్తంగా అగ్రిగోల్డ్ బాధితులు తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి మహిళలను వేశ్యలన్న కృష్ణమరాజుని వెంటనే అరెస్టు చేయాలి...

**-పల్లం సరోజిని జీవన్**



బాపట్ల (నిజం చెపుతాం)అమరావతి మహిళలను సాక్షి లైవ్ డిబేట్లో వేశ్యలన్న కృష్ణమరాజు పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మహిళలను అవమానిస్తే కూటమి ప్రభుత్వం ఊరుకోదని, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు సూచనల మేరకు, బాపట్ల పట్టణ ఎస్సై విజయ్ కి కంప్లైంట్ చేసిన బాపట్ల తెలుగుదేశం పార్టీ మహిళా నాయకులు.....సాక్షి ఛానల్ లో కృష్ణమరాజు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తూ, అతను మహిళా లోకానికి క్షమాపణలు చెప్పి, తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని బాపట్ల పార్లమెంట్ టిడిపి మహిళా ప్రధాన కార్యదర్శి పల్లం సరోజినీ జీవన్ డిమాండ్ చేశారు. లైవ్ డిబేట్లో ఆయన అమరావతి రాజధాని,వేశ్యల రాజధాని గా వ్యాఖ్యానించడం,ఆక్షేపణీయం అన్నారు.కొందరు కళ్ళల్లో ఆనందం చూసేందుకు అలా మాట్లాడుతున్నాననిగతంలోనూ భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాయలేదని కృష్ణంరాజు చెప్పిన విషయాన్ని ప్రజలు ఇంకా మరువలేదని, కుక్క తోక రా వంకర అన్నట్టు ప్రతిసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న అతను మతిస్థిమితంపై కూడా అనుమానాలు కలుగుతున్నాయని,అలాంటి వ్యక్తులు సభ్య సమాజంలో ఉంటే గొడవలు జరిగే ప్రమాదం ఉందని తెలిపారు,కృష్ణమరాజుకు పిచ్చి పరాకాష్టకు చేరింది.మహిళలను,దళితులను కించపరిచే ప్యూడలిస్టు వ్యక్తులను డిబేట్లో బహిష్కరించాలన్నారు.వైసిపి అనుబంధ ఛానల్ లో కృష్ణంరాజును డిబేట్ కు రాకుండా చర్యలు తీసుకోగలరా అని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలోచెన్నుపాటి హైమావతి,కూచిపూడి ఝాన్సీ రాణి,వేమవరపు సుజాత, రుక్మిణి, నజ్మా,రమా, మస్తాన్ బి, శ్యామల సంధ్యారాణి,గిరిజా రాణి, వి పద్మ, లుధియా, జయమ్మ తదితర తెలుగుదేశం పార్టీ మహిళలు పాల్గొన్నారు

## హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మికి ఫోన్ వేధింపులు

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) మేయర్ గద్వాల విజయలక్ష్మికి బెదిరింపు ఫోన్ కాల్స్ రావడం కలకలం రేపింది. గుర్తు తెలియని వ్యక్తి ఫోన్ చేసి వేధించాడు. అర్ధరాత్రి ఫోన్లు చేస్తూ బెదిరింపులకు పాల్పడ్డాడు. మేయర్‌తో పాటు ఆమె తండ్రి కేశవరావు (కేకే)ని అంతం చేస్తానంటూ దుండగుడు వాయిస్ మెసేజ్‌లు పెట్టాడు. బోరబండలో ఇటీవల ఆత్మహత్య చేసుకున్న సర్దార్‌కు చెందిన వ్యక్తిగా చెప్పుకున్నాడు. అసభ్యకరమైన పదజాలంతో బెదిరింపులు రావడంతో మేయర్ పీఆర్వో దీనిపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నిందితుడి ఆచూకీ కోసం పోలీసులు ప్రయత్నాలు చేస్తున్నారు. బెదిరింపులకు పాల్పడిన వ్యక్తి ఎవరనే దానిపై ఫోన్ నెంబర్ ఆధారంగా ఆరా తీస్తున్నారు.

## అఖిల్-జైనాబ్ పెళ్లి రిసెప్షన్ కు హాజరైన సీఎం రేవంత్ రెడ్డి

అక్కినేని కుటుంబంలో పెళ్లి సందడి కొనసాగుతోంది. యువ కథానాయకుడు అక్కినేని అఖిల్, జైనాబ్‌ల వివాహ రిసెప్షన్ హైదరాబాద్‌లోని అన్నపూర్ణ స్టూడియోస్‌లో అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు హాజరై అఖిల్, జైనాబ్‌లకు శు భాకాంక్షలు తెలిపారు. ప్రముఖ సినీ నటుడు మహేశ్‌బాబు తన అర్ధాంగి నమ్రతతో కలిసి విచ్చేయగా, తమిళ స్టార్ హీరో సూర్య, యువ దర్శకుడు వెంకీ అట్లూరి తదితరులు కూడా ఈ వేడుకలో పాలుపంచుకుని నవ దంపతులకు తమ ఆశీస్సులు అందించారు. గ్లోబల్ స్టార్ రామ్ చరణ్-ఉ పాసన, నాని, నిఖిల్, దర్శకులు సుకుమార్, బుచ్చిబాబు సానా తదితరులు కూడా విచ్చేశారు. వీరితో పాటు మరికొంతమంది సినీ పరిశ్రమకు చెందిన ప్రముఖులు, రాజకీయ నాయకులు, క్రీడాకారులు ఈ వివాహ విందులో పాల్గొని సందడి చేశారు. అన్నపూర్ణ స్టూడియోస్ ప్రాంగణం ప్రముఖుల రాకతో కళకళలాడింది. అభిమానులు కూడా సోషల్ మీడియా వేదికగా అఖిల్, జైనబ్ దంపతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. ఈ వేడుకకు సంబంధించిన కొన్ని ఆకర్షణీయమైన ఫోటోలను అన్నపూర్ణ స్టూడియోస్ తమ సోషల్ మీడియా ఖాతా ద్వారా పంచుకోగా, అవి ప్రస్తుతం ఇంటర్నెట్‌లో వేగంగా వైరల్ అవుతున్నాయి. ఈ నెల 6వ తేదీన, శుక్రవారం నాడు, అఖిల్, జైనాబ్‌ల వివాహం కుటుంబ సభ్యులు, అత్యంత సన్నిహితుల సమక్షంలో నాగార్జున నివాసంలో నిరాడంబరంగా జరిగిన విషయం తెలిసిందే. వివాహానంతరం ఏర్పాటు చేసిన ఈ రిసెప్షన్ వేడుకకు పలువురు రాజకీయ, సినీ, క్రీడా రంగ ప్రముఖులు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

## దక్షిణాదిన భాషా వివాదం, బిజెపి పాచిక

కమల్‌హాసన్, మణిరత్నం కాంబినేషన్లో దశాబ్దాల తర్వాత వచ్చిన సినిమా 'థగ్ లైఫ్' సరిగ్గా ఆడకపోయినా ఆ నేపథ్యంలో అనుకోకుండా వచ్చిన ఒక వివాదాన్ని మాత్రం బిజెపి బాగా పెద్దది చేస్తున్నది. కర్ణాటక తప్ప మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో తనకంటూ పెద్ద పునాది లేని బిజెపి ఆ ఒక్కచోట మళ్లీ పుంజుకోవడానికి ఈ వివాదాన్ని సాధనంగా చూస్తున్నదా అని సందేహం కలుగుతుంది. అదే సమయంలో%ఆ%తమిళ, కన్నడ భాషల అనుబంధం గురించి కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల నిజానిజాలు కూడా ప్రజలు ఆలోచిస్తున్నారు. ఆ అంశంలో మరింత స్పష్టత కోసం ప్రయత్నించవచ్చు. విమర్శించుకోవచ్చు. అంతేకానీ ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు, వివాదాలు పెంచాలని చూడటం మటుకు వాంఛనీయం కాదు. నటుడు ప్రకాష్‌రాజ్ లాగే కమల్‌హాసన్ కూడా- ప్రధానంగా తమిళనాడులో బిజెపి కూటమికి, దాని మత రాజకీయాలకు వ్యతిరేకంగా నిలబడుతున్న వ్యక్తి. మొదటి లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమిని బలపరిచి తన మక్కల్ నీది మయ్యం పార్టీని పోటీకి దూరంగా ఉంచారు. ప్రస్తుతం ఆయన తమిళనాడు ఇండియా వేదిక రాజ్యసభకు పంపిస్తున్నది. ఆయన మాటలపై మంట పెట్టడంలో బిజెపికి ఆ కడుపు మంట కూడా ఉంటుందనేది స్పష్టం. ప్రకాష్‌రాజ్ విషయంలోనైతే ఎప్పటికప్పుడు దాడి చూస్తూనే ఉంటాం. ఇంటింటికి సింధూరం తీసుకువెళ్తామని ఈ మధ్య మోడీ చేసిన వ్యాఖ్యపై ఆయన స్పందిస్తూ 'ఈ వృద్ధుడు కుంకుమ తీసుకుపోతే ఎవరు తీసుకుంటారని' ప్రశ్నించారు. భాషా పరంగా గాని, సంప్రదాయ కోణంలో కానీ ఈ మాటల్లో పెద్ద తప్పేమీ లేదు. అయినా అదేదో భారతీయ మహిళలను కించపరిచినట్టుగా రభస చేయడానికి విఫల యత్నం చేసింది. ప్రేమ పూర్వకంగానే%ఆ%తన సినిమా ప్రమోషన్‌లో భాగంగా మీడియా షో నిర్వహించిన కమల్‌హాసన్ వాస్తవానికి బహు భాషా నటుడు. దక్షిణాదిన అన్ని భాషల్లోనూ ఆయన చిత్రాలు విజయవంతం కావడమే కాదు, 50 ఏళ్ల కిందటే హిందీలోనూ సత్తా చూపిన ప్రతిభావంతుడు. ఆ మాటకొస్తే ఆయన సమకాలికుడైన రజనీకాంత్ అసలు కన్నడ సీమ నుంచే వచ్చినవారు. కన్నడం, తమిళం ఒకటేనంటూ అనుబంధం చాటడానికి కమల్‌హాసన్ ఉత్సాహంలో తమిళం నుంచి కన్నడం పుట్టిందని భాషావేత్తలు చెప్పారని అన్నారు. ఆయన ఈ మాటలు అన్నప్పుడు పక్కన ప్రఖ్యాత కన్నడ హీరో రాజ్‌కుమార్ పుత్రుడైన శివరాజ్ కుమార్ కూడా ఉన్నారని గుర్తుంచుకోవాలి. కమల్‌హాసన్, మణిరత్నం కాంబినేషన్లో దశాబ్దాల తర్వాత వచ్చిన సినిమా 'థగ్ లైఫ్' సరిగ్గా ఆడకపోయినా ఆ నేపథ్యంలో అనుకోకుండా వచ్చిన ఒక వివాదాన్ని మాత్రం బిజెపి బాగా పెద్దది చేస్తున్నది. కర్ణాటక తప్ప మిగిలిన దక్షిణాది రాష్ట్రాల్లో తనకంటూ పెద్ద పునాది లేని బిజెపి ఆ ఒక్కచోట మళ్లీ పుంజుకోవడానికి ఈ వివాదాన్ని సాధనంగా చూస్తున్నదా అని సందేహం కలుగుతుంది. అదే సమయంలో%ఆ%తమిళ, కన్నడ భాషల అనుబంధం గురించి కమల్‌హాసన్ చేసిన వ్యాఖ్యల నిజానిజాలు కూడా ప్రజలు ఆలోచిస్తున్నారు. ఆ అంశంలో మరింత స్పష్టత కోసం ప్రయత్నించవచ్చు. విమర్శించుకోవచ్చు. అంతేకానీ ప్రజల మధ్య, ప్రాంతాల మధ్య విభేదాలు, వివాదాలు పెంచాలని చూడటం మటుకు వాంఛనీయం కాదు. నటుడు ప్రకాష్‌రాజ్ లాగే కమల్‌హాసన్ కూడా- ప్రధానంగా తమిళనాడులో బిజెపి కూటమికి, దాని మత రాజకీయాలకు వ్యతిరేకంగా నిలబడుతున్న వ్యక్తి. మొదటి లోక్‌సభ ఎన్నికల్లో డిఎంకె కూటమిని బలపరిచి తన మక్కల్ నీది మయ్యం పార్టీని పోటీకి దూరంగా ఉంచారు. ప్రస్తుతం ఆయన తమిళనాడు ఇండియా వేదిక రాజ్యసభకు పంపిస్తున్నది. ఆయన మాటలపై మంట పెట్టడంలో బిజెపికి ఆ

# బిల్డింగ్ కన్స్ట్రక్షన్ లో వసూలు చేస్తున్న సెస్ నిధులు దోచుకోవడం ఆపండి

**- ఇంజనీర్స్, బిల్డర్స్ చెల్లిస్తున్న సెస్ నిధులు భవన నిర్మాణ కార్మికులకు పథకాలు అమలు చేయండి**

కాకినాడ, జూన్ 8 (నిజం ప్రతినిధి): కాకినాడ జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఏ ఐ టి యు సి అనుబంధ సంఘం నెలవారి సమావేశం ఆదివారం ఉదయం కాకినాడలో స్థానిక వీర్ కమల్ థియేటర్ వద్ద టీ అన్నవరం అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఏపీ బిల్డింగ్ అండ్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి అనుబంధ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్ హాజరయ్యారు. ప్రసాద్ ఈ సందర్భంగా మాట్లాడుతూ కన్స్ట్రక్షన్ లో బిల్డింగ్స్, అపార్ట్మెంట్స్, రోడ్స్ తదితర నిర్మాణాల్లో 1 శాతం సెస్ వసులు చేస్తున్న నిధులను ప్రభుత్వం దోచుకోవడం ఇకనైనా ఆపండి అని ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. భవన నిర్మాణ కార్మికుల సెస్ నిధులను గత ప్రభుత్వం దుర్వినియోగిస్తూ రాజకీయ స్వార్థ ప్రయోజనాల కొరకునిధులను వాడుకుందని, భవన నిర్మాణ కార్మికులు ఆ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పారని, ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు భవన నిర్మాణ కార్మికులకు ఇచ్చిన హామీని సంవత్సరకాలం పూర్తి అయిన ఇప్పటివరకు ఒక్క సంక్షేమ పథకం అమలు చేయలేదని, భవన నిర్మాణ కార్మికుల ఘోష ఈ ప్రభుత్వానికి కనబడడం లేదా అని ఆయన అన్నారు. ఈ ప్రభుత్వ సంక్షేమ బోర్డు నిధులు దోచుకున్న సంక్షేమ పథకాల అమలు చేయకున్నా గత ప్రభుత్వానికి పట్టిన గత ఈ ప్రభుత్వానికి పడుతుందని ఆయన అన్నారు. ఇంజనీర్స్, బిల్డర్స్, నిర్మాణాలు చేపడుతున్న వారందరూ ప్రభుత్వానికి సెస్ రూపంలో చెల్లిస్తున్న నిధులు కార్మికుల కొరకు చెల్లించినవని ఆ నిధులు భవన నిర్మాణ కార్మికుల ఖర్చు చేయాలని, సంక్షేమ పథకాలు పూర్తి స్థాయిలో అమలు చేయాలని సాధారణ, యాక్సిడెంట్, డెలివరీ, మ్యారేజ్, హాస్పిటలైజేషన్ తదితర క్లెయిమ్స్ తక్షణమే అమలు చేయాలని, సంక్షేమ పథకాల అమలుపై కార్మిక శాఖ మంత్రి జోక్యం చేసుకోవాలని, ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని, లేకుంటే చరిత్ర హీనులుగా మిగిలిపోతారని ఆయన అన్నారు. యోగాంధ్రా పేరుతో ప్రజలకు అంతరాయం కలిగించే విధంగా మెయిన్ రోడ్లను మూయించడం సరికాదని, ప్రభుత్వ నిధులతో




యోగేంద్ర కార్యక్రమాల్లో నిర్వహించడం కాకుండా ఆయా ట్రస్టులు, స్వచ్ఛంద సంస్థలు ద్వారా నిధులు ఖర్చు చేయాలని అలాకాకుండా ప్రభుత్వ నిధులు దుర్వినియోగించి మొత్తం ఈ కార్యక్రమానికి ఖర్చు చేస్తే ప్రజల సహించరని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం దుర్గాప్రసాద్, టి శ్రీనివాస్, శేఖర్, జి.సత్యనారాయణ, కుమార్, చిన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# ప్రజా ఫిర్యాదును అవహేళన చేస్తున్న తిమ్మాపురం కార్యదర్శి

**- అవినీతి ఆరోపణలున్న కార్యదర్శికి వత్తాసా?...**
**- రూరల్ ఎమ్మెల్యేని తప్పుదారి పట్టిస్తున్న వైనం**

కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ నిజం బ్యూరో( రామరాజు) జూన్ 8బీ:- కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామపంచాయతీ పరిధిలో అక్రమ కట్టడాలపై జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఏప్రిల్ 15 న ఫిర్యాదు చేసారు. దీనిపై సంబంధిత పంచాయతీ కార్యదర్శి ఫిర్యాదుదారునికి ఏ విధమైన సమాచారం తెలుపకుండా అర్జీని



Kakinada district
Public Grievance Redressal System
తేది:15-04-2025
KKD202505053424 Date: 05-05-2025
PITHANI VENKATA RAMU
9291440455
Panchayat Secretary
Gram Panchayat
Thimmapuram
Kakinada Rural Mandal

మూసివేశారు. ఈ అర్జీని మూసినప్పుడు కనీసం గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకం కూడా లేకుండా ప్రభుత్వ యాప్ లో అప్లోడ్ చేయటం విడ్డూరం. కనీసం దీనిని జిల్లా అధికారులు గుర్తించి ఆ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా నుండి కాకినాడ జిల్లా తిమ్మాపురం డిప్యూటేషన్ పై వచ్చిన ఈ కార్యదర్శి గతంలో పనిచేసిన పంచాయతీలలో అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఈమధ్యనే కొత్తపేట మండలం కొత్తపేట గ్రామపంచాయతీలో సుమారు కోటి యాభై లక్షల పైబడి ఇంటి పన్నుల వసూలు లో అవినీతి జరిగిందని దర్యాప్తు నివేదిక తెలిపింది. కాకినాడ జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి ఈ నివేదిక పరిశీలిస్తే ఈయన ఎంతటి పనిమంతుడో తిమ్మాపురం గ్రామ ప్రజలకు తెలుస్తుంది. కాకినాడ జిల్లాలో పనిచేసే పంచాయతీ కార్యదర్శులకు పక్కన ఉన్న కోనసీమ జిల్లాలో అవినీతి ఆరోపణలు ఉన్న ఈయనని సిఫార్సు చేసిన అధికారులకు తెలియదా? రూరల్ ఎమ్మెల్యే నానాజీని తప్పుదోవ పట్టించి కొంతమంది ఇలాంటి అవినీతి ఆరోపణ వ్యక్తులను రూరల్ మండలంలోకి తీసుకురావడానికి వారి పాత్ర ఏంటి అనేది రూరల్ ఎమ్మెల్యే దృష్టి సారించాలి. అవినీతి ఆరోపణ ఎదుర్కొంటున్న ఈ పంచాయతీ కార్యదర్శి డిప్యూటేషన్ రద్దు చేసి మరో కార్యదర్శిని నియమించాలని జిల్లా పంచాయతీ అధికారికి తూరంగి మాజీ ఎంపీటీసీ పితాని రాము ఫిర్యాదు చేయడం జరిగింది.

# ఏపీ ఈఏపీ సెట్-2025 ప్రవేశ పరీక్ష ఫలితాలు విడుదల..

కాకినాడ జిల్లా కాకినాడ సిటీ నిజం బ్యూరో ( రామరాజు)జూన్ 8:-ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యామండలి నేతృత్వంలో జెఎన్టియుకె ఆధ్వర్యంలో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగ్, అగ్రికల్చర్ %డ% ఫార్మశీ కామన్ ఎంట్రన్స్ టెస్ట్ (ఏపి ఈపిపిసెట్) 2025 ఆన్లైన్ ప్రవేశ పరీక్షా ఫలితాలను ఆదివారం జెఎన్టియుకె విసి కాన్ఫరెన్స్ హాలులో ఏపి ఈఏపిసెట్-2025 చైర్మన్, జెఎన్టియుకె వీసీ సిఎస్ఆర్కె ప్రసాద్, కన్వీనర్ వివి సుబ్బారావు, అధికారుల సమక్షంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా ఏపి ఈఏపి సెట్-2025 చైర్మన్ వీసీ సిఎస్ఆర్కె ప్రసాద్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యాప్తంగా హైదరాబాద్లలో నిర్వహించిన ఏపి ఈఏపిసెట్-2025 ఆన్లైన్ ప్రవేశ పరీక్షకు 3,62,448 మంది దరఖాస్తు చేసుకోగా 3,40,300 మంది హాజరయ్యారన్నారు. వీరిలో 2,57,509 మంది అర్హత సాధించారని, మొత్తంగా 75.67% మంది విద్యార్థులు ఏపి ఈఏపిసెట్ ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణత సాధించారని, వీరి ర్యాంకు కార్డులను ఏపి ఈపిపిసెట్ వెబ్సైట్లో పొందుపరుస్తామన్నారు. ఏపి ఈఏపి సెట్ ఫలితాలను విద్యార్థులు ఏపి ఈఏపి సెట్ వెబ్సైట్ %జూం://ఎివిం.ఖజూంఎష్ట్రవ.ఖజూ.స్త్రశీజ.అఅ% తో పాటు రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'మనమిత్ర' వాట్సాప్ గవర్నెన్స్ '9552300009' ఫోన్ నెంబర్ ద్వారా కూడా తెలుసుకోవచ్చునన్నారు. ఈఏపిసెట్ ప్రవేశ పరీక్ష నిర్వహించిన 12 రోజులలోనే ఫలితాలను విడుదల చేయడం పట్ల వీసీ ఆనందం వ్యక్తం చేశారు. ఏపి ఈఏపిసెట్-2025 ప్రవేశ పరీక్ష నిర్వహణా బాధ్యతలను జెఎన్టియుకె యూనివర్శిటీకి అప్పగించిన రాష్ట్ర ప్రభుత్వానికి, రాష్ట్ర ఉన్నత విద్యామండలి అధికారులకు, ఆంధ్రప్రదేశ్, హైదరాబాద్లలో 145 పరీక్షా కేంద్రాలలో ఈఏపిసెట్ ప్రవేశ పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు సహకరించిన రాష్ట్రంలోని అన్ని జిల్లాల ఉన్నతాధికారులకు, యూనివర్శిటీ అధికారులకు, స్పెషల్ అబ్జర్వర్లకు, అబ్జర్వర్లకు, ఎర్రర్ ఫ్రీ ప్రశ్నాపత్రాలను రూపొందించిన సబ్జెక్ట్ నిపుణులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. మే 19వ తేదీ నుండి 20వ తేదీ వరకు అగ్రికల్చర్ %డ% ఫార్మశీ విభాగానికి 4 సెషన్లలో నిర్వహించిన పరీక్షకు 75460 మంది విద్యార్థులు హాజరయ్యారని, వీరిలో 67,761 మంది అర్హత సాధించగా ఉత్తీర్ణతా శాతం 89.80%గా నమోదైందన్నారు. అలాగే మే 21వ తేదీ నుండి 27వ తేదీ వరకు ఇంజనీరింగ్ విభాగానికి 10 సెషన్లలో నిర్వహించిన పరీక్షకు 2,64,840 మంది విద్యార్థులు హాజరయ్యారని, వీరిలో 1,89,748 మంది అర్హత సాధించగా ఉత్తీర్ణత శాతం 71.65%గా నమోదైందన్నారు. ఏపి ఈఏపి సెట్-2025 ప్రవేశ పరీక్షలో భాగంగా జువాలజీ సబ్జెక్ట్, ఫిజిక్స్ సబ్జెక్ట్ టైపోగ్రాఫికల్ లోపం వలన రెండు ప్రశ్నలకు సంబంధించిన ఆప్షన్స్ (ఐచ్ఛికాలు)ను మార్పు చేయడం




జరిగిందన్నారు. అలాగే రెండు మాల్ ప్రాక్టీస్ కేసులు నమోదయ్యాయని, తదుపరి చర్యలపై కమిటీని ఏర్పాటు చేసి చేసినట్లు చెప్పారు. ఇంజనీరింగ్, అగ్రికల్చర్, ఫార్మసీ ఫలితాల్లో టాప్ టెన్ విద్యార్థుల పేర్లను చదివి వినిపించారు. మాల్ ప్రాక్టీస్కు పాల్పడిన విద్యార్థుల ఫలితాలను నిలిపివేశామన్నారు. ఈ కార్యక్రమంలో జెఎన్టియుకె రెక్టార్ కెవిరమణ, ఇన్చార్జి రిజిస్ట్రార్ వి. రవీంద్రనాధ్, ఓఎస్డి డి కోటేశ్వరరావు, ఏపి ఈఏపిసెట్-2025 కన్వీనర్ వివి సుబ్బారావు, కో-కన్వీనర్లు, ప్రొఫెసర్లు కెరాము, ఎన్ సుమతి, కో-ఆర్డినేటర్లు ఎస్ చంద్రశేఖర్, ఎస్ఎస్ఎస్ఎన్ ఉషాదేవి, జయప్రసాద్, దిలీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలను, బౌద్ధ వారసత్వాన్ని అవమానించడం దారుణమన్న జనసేనాని

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై ఒక టెలివిజన్ ఛానెల్‌లో విశ్లేషకుడి ముసుగులో ఒక వ్యక్తి చేసిన తీవ్ర వ్యాఖ్యల వెనుక వ్యవస్థీకృత కుట్ర ఉందని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఆరోపించారు. ఈ వ్యాఖ్యలు అమరావతి ప్రాంత మహిళలను, ఈ నేల చారిత్రక, ఆధ్యాత్మిక, బౌద్ధ వారసత్వాన్ని అవమానించేలా ఉన్నాయని ఆయన తీవ్రంగా ఖండించారు. ఇలాంటి దుష్ప్రచారాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు."ఆ మాటలను ఒక వ్యక్తి చేసిన వ్యాఖ్యలుగా చూడవద్దు. ఆ ఛానెల్ కూడా... ఆ వ్యాఖ్యలతో మాకు సంబంధం లేదు, అవి సదరు వ్యక్తి అభిప్రాయం, మాకు మహిళలంటే ఎంతో గౌరవం అంటూ తప్పించుకోలేదు. వాటిని ప్రసారం చేయడమే కాదు... చర్చ సందర్భంలో కనీసం ఖండించి, తప్పుబట్టలేదు. అంటే ఆ చర్చ వెనుక... నీచ భాషతో రాజధాని ప్రాంతాన్ని, అక్కడ నివసిస్తున్న మహిళలను, ఈ ప్రాంత చారిత్రక నేపథ్యాన్ని, విలసిల్లిన బౌద్ధాన్నీ అవమానించి అవహేళన చేయాలనే కుటిల యత్నం దాగి ఉందనే విషయాన్ని అందరూ గుర్తించాలి" అని స్పష్టం చేశారు.ఆచార్య నాగార్జునుడు కాలంలో విలసిల్లిన బౌద్ధంఅమరావతిపై నీచ ప్రచారానికి దిగిన వ్యక్తులకు, ముఠాలకు కనీసం ఆ ప్రాంత చారిత్రక నేపథ్యం, ఆధ్యాత్మిక విశేషాలు కూడా తెలియవు అనిపిస్తోంది. మౌర్యులు, ఇక్ష్వాక రాజుల శాసనాలు లభ్యమయ్యాయి. కాకతీయులు ఈ ప్రాంతంలో శాసనాలు వేయించారు. బౌద్ధం విలసిల్లిన నేల అని చైనా యాత్రికుడు హ్యూయన్ త్సాంగ్ రచనలు చెబుతున్నాయి. ఆచార్య నాగార్జునుడు నడయాడిన ప్రాంతమిది. మహాయాన బౌద్ధం ముఖ్య సంప్రదాయంగా ఆ ధర్మం విస్తరించింది. ఆ సంప్రదాయంతోపాటు ఇతర సంప్రదాయాలూ ఇక్కడ ఆదరణ పొందాయి. కాబట్టే ఈ ప్రాంతాన్ని బౌద్ధులు పవిత్రంగా భావిస్తారు. నాటి అమరావతి శిల్పకళారీతి.. బౌద్ధం విస్తరించిన శ్రీలంక, ఆగ్నేయాసియా దేశాల్లో అదరణ పొందింది. ఇంతటి చారిత్రక నేపథ్యం కలిగిన ఈ ప్రాంతంపై నీచ వ్యాఖ్యలు చేసే వ్యక్తులు- ఆ ధర్మాలను విశ్వసించేవారి గురించి ఎప్పుడైనా ఆలోచించారా?కుల ముద్రలు వేశారు... మహిళలను అవమానిస్తున్నారురాజధానిపై గత పాలకుడు, ఆయన సహచరులు కుత్సితమైన వ్యాఖ్యలు చేస్తూ అమరావతి ప్రతిష్ఠను దిగజార్చాలని చూశారు. రాజధానిని శ్మశానంతో పోల్చారు. కుల ముద్ర వేశారు. భూములు ఇచ్చిన రైతులు దీక్షలు చేస్తే తమ రాజకీయ బలంతో అణచివేసే ప్రయత్నం చేసి కేసులుపెట్టి వేధించారు. రాజధాని కోసం భూములు ఇచ్చినవారిలో 32 శాతం ఎస్సీ, ఎస్టీ సామాజిక వర్గాల రైతులు ఉన్నారు. తాము భూములు ఇచ్చాము, రాజధాని ఇక్కడే ఉండాలని దీక్షలు చేసిన సదరు సామాజిక వర్గంవారిపైనే ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయించి ఇక్కట్ల పాల్జేసింది గత ప్రభుత్వం. 14 శాతం బీసీ రైతులు, 20 శాతం రెడ్డి సామాజిక వర్గం, 18 శాతం కమ్మ, 9 శాతం కాపు, 3 శాతం ముస్లిం రైతులు భూములు ఇచ్చారు